జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 341 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు

**యూఐడీఏఐ కొత్త డిజైన్ ప్రతిపాదన**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటోకాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార మిగతా1 2లో..

పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు



మహాశివరాత్రి శుభాకాంక్షలు

నేడు మహాశివరాత్రి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(సోమవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

# ‘హస్త’గతం అవ్వాల్సిందే

## మంత్రులు, పార్టీ నేతలతో సీఎం రేవంత్ సమీక్ష

- తెలంగాణలో మారుతున్న సమీకరణాలు
- హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్
- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- ఆయారామ్ గయారామ్ ల హడావిడి
- సీఎంతో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు



హైదరాబాద్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం మిగతా 2లో..

మున్సిపాలిటీలను ఆదర్శంగా

# తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సిఎం రేవంత్

### గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు

### భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన

### మేయర్ సిపిఐకి, డిప్యూటి మేయర్ కాంగ్రెస్‌కు

### సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడ్డి భేటీలో నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర మిగతా 2లో..

# క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

- దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు
- రాష్ట్రాల జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు
- రాబోయే మూడేళ్లలో అందుబాటులోకి
- రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య నాలుగు రైల్వే లైన్ ఏర్పాటు
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. మిగతా 2లో..

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

- కర్ణాటక - మహబూబ్‌నగర్ మధ్య నాలుగు లైన్ల రోడ్డు
- 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. మిగతా 12లో..



# విచారించండి

### అర్విండ్ కుమార్ ను విచారణకు పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటి వరకు మిగతా 12లో..



# ట్రక్కును ఢీకొన్న కారు

### నలుగురు కోబ్రా కమెండోల దుర్మరణం

రాయపూర్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్ లోని ధమ్‌తారి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం జిల్లాలోని మిగతా 12లో..

## కరీంనగర్ మేయర్ పీఠం

# బిజెపిదే

### కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం

### ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు

### మేయర్ పదవి కోసం కాంగ్రెస్, ఎంఐఎంతో జట్టు

### తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్న కేంద్రమంత్రి బండి



హైదరాబాద్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న మిగతా 12లో..

## జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

### అసోంలో ల్యాండ్ అయిన ప్రధాని మోడీ విమానం



గౌహతి,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ – మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ. ఈశాన్య భారతదేశంలో ఏర్పాటుచేసిన మిగతా 12లో..

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

హైదరాబాద్, ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు మిగతా 12లో..

## స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం

**పోలీసుల మెరుపు దాడిలో 45మంది అరెస్ట్**

హైదరాబాద్, ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ పరిధిలో స్పా సెంటర్ల పేరుతో సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కేపీహెచ్‌బీ మిగతా 12లో..

## మున్సిపల్ ఫలితాల ప్రభావం

# అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల మిగతా 12లో..

# సంపాదకీయం

## తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యథావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్విత‌చరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది. నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరియస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

### క్యాన్సర్ రోగులకు

# భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి..

క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం,



మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా-బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

### మున్సిపాలిటీలను ఆదర్శంగా

# తీర్చిదిద్దుదాం

మొదటిపేజీ తరువాయి..

చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ



ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8 డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీనిపై ఆ 8మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారం అవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.

## ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు

మొదటిపేజీ తరువాయి..

దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు. ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది. ఈ ఫోటోకాపీలు నేరగాళ్ల చేతికి చిక్కితే గుర్తింపు చోరీ (ఐడెంటిటీ థెఫ్ట్), ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని యూఐడీఏఐ గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా జారీ చేయబోయే ఆధార్ కార్డులపై కేవలం కార్డుదారుడి ఫోటో, ఒక ప్రత్యేకమైన ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించాలని యూఐడీఏఐ యోచిస్తోంది. ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలన్నీ ఈ క్యూఆర్ కోడ్‌లో భద్రంగా నిక్షిప్తమై ఉంటాయి. గుర్తింపు ధృవీకరణ అవసరమైనప్పుడు, సంబంధిత సంస్థలు తమ వద్ద ఉన్న అధీకృత యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను సరిచూసుకుంటాయి. దీనివల్ల కేవైసీ ప్రక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, వ్యక్తిగత సమాచారానికి పూర్తి భద్రత లభిస్తుంది. గత ఏడాది నుంచే ఈ మార్పులపై కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది. ఆధార్ ఫోటోకాపీల ద్వారా జరిగే దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త నిబంధనలు తీసుకొస్తున్నామని యూఐడీఏఐ సీఈవో భువనేశ్ కుమార్ ఇటీవలే ఒక సమావేశంలో స్పష్టం చేశారు. ఇటీవల విడుదల చేసిన కొత్త ఆధార్ మొబైల్ యాప్‌లో కూడా లాగిన్ అయిన తర్వాత కేవలం ఫోటో, క్యూఆర్ కోడ్ మాత్రమే కనిపించేలా మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదన అమలైతే ఆధార్ గోప్యత మరింత పటిష్ఠం అవుతుందని, మోసాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

### రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది.

# 'హస్త'గతం అవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. యూపీఏ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళులర్పించారు. పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందని అన్నారు. మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖ్రూా - ×చీణ× కూటమిల ముసుగును బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్‌ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్‌డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఎఐఎన్‌ఆర్‌సీ, ఎఐఎడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది." అని అమిత్ షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణ త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు.

## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు. గత వారం భారత్-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

## గోశాలకు గోవులను దానము చేసిన కుమారి గ్రామస్తుడు



**నేరడిగొండ ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి) :** ప్రతి దాన్ని వ్యాపార కోణంలో చూస్తున్న కాలమీది ఇట్లాంటి తరుణంలో నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన వొర్స( గోగారి) శేఖర్ తాను ప్రేమతో పెంచుకున్న 2 లక్షల 50 వేల విలువ చేసే 25 ఆవులను ఇచ్చోడ మండలంలోని రామలక్ష్మణ గోశాలకు గోదానం చేసి తన ఉదారతను చాటుకొని ఆదర్శంగా నిలిచారు. తాను ఇన్ని రోజులు వాటిని ప్రేమగా సాధానని ఇప్పుడు వాటిని అమ్మడం ఇష్టం లేకపోవడంతో ఆర్థికంగా నష్టమైన కుటుంబ సభ్యుల సమిష్టి నిర్ణయముతో వాటిని ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా గోదానం చేశానని ఆయన తెలిపారు. చాలా సంవత్సరాలు వాటికి తాను పశువుల కాపరిగా ఉండి సంరక్షించానని ఇప్పుడు వాటిని సాదడం కష్టమవడంతో వాటిపై ప్రేమతో గోశాలకు ఇచ్చానని గోదానం చాలా శ్రేష్టమైనదని భావించి. వాటిని గోసాలకు ఇచ్చానని వారు వాటిని ప్రేమతో సాదాలని అప్పుడప్పుడు వీలు చిక్కినప్పుడు వాటిని వెళ్లి చూస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు గ్రామస్తులు గోమాత ప్రేమికులు అభినందించారు. గోశాల నిర్వాహకులు కూడా ఇట్లాంటివారు కోటిలో ఒకరు ఈ కలికాలంలో ఉంటారని ఇంత గో ప్రేమను చాటుకున్నందుకు ఆయనను ప్రశంసించారు. కుమారి గ్రామ యాదవ సంఘం పెద్దలు గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, ఆయనను అభినందించారు. ఇది ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు.

## నేడు మహాశివరాత్రి శైవ ఆలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ఆయా శైవ క్షేత్రాలలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు అయ్యాయి. శంకరన్ ఉత్సవమూర్తులు, మూల విరాట్టు, శివలింగంకు రుద్రాభి షేకం అర్చనలకు సర్వం సిద్ధం చేశారు. భక్తుల దర్శనానికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీలు అధికా రులు అవసరమైన చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని పురాతన శివ ఆలయాలు,సుప్రసిద్ధ శివ ఆలయాలు బాసర దిలవార్ పూర్ మండలం కదిలి, లక్షణచాంద మండలం బురుగు పల్లి రాజరాజేశ్వర ఆలయం, సిద్దిలకుంట కడం, దస్తురాబాద్ ప్రముఖ ఆలయాలను భక్తులు ఎక్కువగా సందర్శిస్తారు. లింగోద్భవం, శివపార్వతుల కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిపిస్తారు. భక్తులు మొక్కులు తీర్చుకొని ఉపవాసం పాటిస్తారు.

## సమాచార హక్కు చట్టం 2005 - ప్రస్తుత పరిస్థితుల్లో మన బాధ్యత

- ఆర్టీ ఐ యాక్టివిటీ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి లింగయ్య...






**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి) ప్రతినిధి :** సమాచార హక్కు చట్టం 2005 అనేది భారతదేశంలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు పౌర సాధికారతను ప్రోత్సహించే ఒక పరివర్తనాత్మక చట్టం. ఈ చట్టం ప్రకారం, ఏ పౌరుడైనా ప్రభుత్వ అధికారి నుంచి ఏదైనా సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. సంబంధిత అధికారి అభ్యర్థించిన సమాచారానికి వెంటనే లేదా ముప్పై రోజుల్లోపు తగిన ప్రతిస్పందనను అందించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో, సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన పెంచడం మరియు దానిని సమర్థవంతంగా అమలు చేయడం చాలా ముఖ్యం. ఈ చట్టం ద్వారా, పౌరులు తమ ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి మరియు పనితీరులో పారదర్శకతను కోరుకునే అధికారాన్ని పొందుతారు.

**మన బాధ్యత :** - సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన పెంచడం మరియు దానిని సమర్థవంతంగా అమలు చేయడం. - ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారాన్ని అభ్యర్థించడం మరియు వారి ప్రతిస్పందనను పర్యవేక్షించడం. - అవినీతి మరియు పారదర్శకత లోపాలను నివేదించడం మరియు వాటి పరిష్కారం కోసం కృషి చేయడం. - సమాచార హక్కు చట్టం 2005 యొక్క ప్రాముఖ్యత గురించి ఇతరులకు అవగాహన కల్పించడం. సమాచార హక్కు చట్టం 2005 అనేది భారతదేశంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, మనం మన ప్రభుత్వాన్ని మరింత పారదర్శకంగా, జవాబుదారీగా చేయవచ్చునని ఆర్టీ ఐ యాక్టివిటీజిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి లింగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

## విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్నెస్‌పై అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల, 14, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల లో దిక్సూచి సూర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్‌లోని సున్నం బట్టి వాడ వంద పీట్ల రోడ్డు ప్రాంతంలో అదునాతన పరికరాలతో నూతంగా నిర్వహిస్తున్న ఏఎచ్ బ్యూటీ పార్లర్‌లో బ్యూటీ అండ్ వెల్నెస్‌పై జిల్లా పరిషత్ హై స్కూల్ చెన్నూర్ విద్యార్థు లకుకి ప్రత్యేక అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సొసైటీ అధ్యక్షులు దుర్గం స్వామి, ఏ.హెచ్ బ్యూటీ అండ్ వెల్నెస్ డైరెక్టర్ అనూష, పాఠశాల ప్రిన్సిపల్ సరితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్నెస్ రంగంపై ప్రాక్టికల్గ అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో బ్యూటిపార్లల్‌లపై అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందే వివిధ మార్గాలపై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, లావణ్య, సృజన, పిడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మెజార్టీలో వివిధ పార్టీ అభ్యర్థులు

**బిజెపిలో అశోక్ బిఆర్‌ఎస్‌లో రాజ గంగన్న కాంగ్రెస్లో సత్యంల మొదటి స్థానం**



బిజెపి అభ్యర్థి గుమ్ముల అశోక్



టిఆర్ఎస్ అభ్యర్థి తాళ్లపల్లి రాజ గంగన్న



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజురా సత్యం

**ఖానాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో 12 వార్డుల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు బిజెపి పార్టీ నుంచి 12 మందిలో 4 వార్డ్ శ్రీరామ్ నగర్ లో పోటీ చేసిన బిజెపి అభ్యర్థి గుమ్ముల ఆనంద్ కుమార్ (అశోక్) 435 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థిపై 251 మెజార్టీతో మొదటి స్థానంలో నిలిచారు టిఆర్ఎస్ పార్టీ 12 మందిలో రెండో వార్డ్ శివాజీ నగర్ కు చెందిన తాళ్లపల్లి రాజా గంగన్న 583 ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 205 మెజార్టీ సాధించగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మందిలో 11వ వార్డు విద్యానగర్ కు చెందిన చిన్నం సత్యనారాయణ (రాజురా సత్యం ) 685 కోట్లు సాధించి సమీప బిజెపి అభ్యర్థి పై 178 కోట్ల తేడాతో గెలుపొంది రథమ స్థానాల్లో నిలిచారు. ఇలా పార్టీలకు ఒకరు చొప్పున తమ పార్టీలో అధిక ఓట్లు సంపాదించి రికార్డులు దక్కించుకోగా, 12 వార్డులో పార్టీ కొక్కరు చొప్పున బిజెపి అభ్యర్థి మొదటి, బి ఆర్ ఎస్ అభ్యర్థి రెండవ,కాంగ్రెస్ అభ్యర్థి మూడవ స్థానాల్లో మెజార్టీ సాధించారు. 7 గురు తాజా మాజీ కౌన్సిలర్ లు తిరిగి పోటీ చేసిన 2సారి గెలిచిన రాజురా సత్యం గడచిన ఖానాపూర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ వైస్ చైర్మన్ గా మెలిగిన అభ్యర్థులు తిరిగి ఫిబ్రవరి 11న జరిగిన రెండవ మున్సిపల్ ఎన్నికల్లో ఆయా పార్టీల నుంచి తిరిగి కౌన్సిలర్లుగా 7అభ్యర్థులు వివిధ వార్డుల నుంచి పోటీచేసిన 11వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం రెండవసారి గెలిచారు కాగా 4 వార్డులో గతంలోబిజెపి స్థానం అయినా సెట్టింగ్ కౌన్సిలర్ నాయిని సంతోష్ కు టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్గా పోటీచేసి ఓటమి పాలు కాగా ఆస్థానం తిరిగి బిజెపి అభ్యర్థితో అధిక మెజార్టీతో కైవసం చేసుకోవడం గమనార్హం 3వార్డులో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా జన్నారం విజయలక్ష్మి శంకర్ ఓటమి పాలు కాగా 5 వార్డులో రిజర్వేషన్ వర్తించకపోగా ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో7 వార్డులో బిఎస్పి అభ్యర్థిగా పోటీ చేసిన పర్మి లత సురేష్లు ఓడిపోయారు 6వార్డులో తిరిగి పోటీ చేసిన అఫ్రిన్ ఖానం అమనుల్లా ఖాన్ ఎన్నికల్లో ఓడి పోగా 8వ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ ఈసారి తిరిగి టిఆర్ఎస్ పార్టీ తోనే పోటీ చేసి ఓటమి చెందారు 10 వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ రాధ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు ఇలా ఏడుగురు తాజా మాజీ కౌన్సిలర్లు మళ్ళీ పలు వార్డుల్లో తలపడిన 11వ వార్డు నుంచి రెండవసారి కాంగ్రెస్ అభ్యర్థి అందరూ ఒక్కరై ఓడించాలన్న పట్టుదలను సైతం ఎదుర్కొన్ని రాజురాసత్యం తిరిగి ఒక్కరే గెలిచి రికార్డు సృష్టించారు.

# పుర పీఠంపై అప్పాల కావ్యే

**అధిష్టానం ఆదేశంతో క్యాంపులో కౌన్సిలర్లు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను గెలిచిన కాంగ్రెస్ చైర్ పర్సన్ ఎంపికకు సమాయుత్తమవుతుంది. ఈ మేరకు ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ కౌన్సిలర్లు అందర్నీ క్యాంపుకు తరలించారు .ఎన్నికలకు ముందే అధిష్టానం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అప్పల గణేష్ చక్రవర్తికి హామీ ఇచ్చింది. అనూహ్యంగా చైర్మన్ జనరల్ మహిళకు కేటాయించడంతో గణేష్ చక్రవర్తి తన శ్రీమతి కావ్య ను వార్డ్ కౌన్సిలర్ గా రాజకీయ అరంగేట్రం చేయించి భారీ మెజారిటీతో గెలిపించుకున్నారు .దీంతో అప్పాల కావ్య నిర్మల్ పుర సారథిగా ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావించారు ఊహించినవిధం గానే అధిష్టానం ఆమెను చైర్పర్సన్ అభ్యర్థిగా ప్రకటించింది.అప్పాల అనుచరులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుంటున్నారు .టపాసులు కాల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు .నిర్మల్ పుర పీఠం పై అప్పాల వంశం నుంచి కావ్య 5 వ వ్యక్తిగా నిలవనున్నారు. గతంలో అప్పాల నర్సయ్య, మహేశ్, అనురాధ, గణేష్ చక్రవర్తి ప్రస్తుతం కావ్య బల్దియా సారథిగా అధిరోహించనున్నారు.

**శిభిరంలో 24 మంది కౌన్సిలర్లు :** ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను మొదట కౌంటింగ్ రోజున తుఫ్రానులో ఓ రిసార్టులో శిబిరంలో వుంచినట్లు విశ్వసనీయ సమాచారం .కౌంటింగ్ అనంతరం ఓడిన కౌన్సిలర్లను నిర్మల్ పంపి శిబిరాన్ని మరో ప్రాంతానికి తరలించారు . గణేశ్ చక్రవర్తి డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జ ,నియోజకవర్గ ఇంచార్జీలు, కార్యకర్తలతో విజయోత్సవ సంబురాలు జరుపుకోని శనివారం ఉదయం రహస్య శిబిరంలో చేరినట్లు సమాచారం.



# ఖానాపూర్ పుర పీఠం ఏ పార్టీకి దక్కేనో?





- అధికార కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందా,
- బిజెపి, బి ఆర్ ఎస్ కలయికలో కానుందా,
- కేంద్ర మంత్రి స్థాయిలో బిఆర్ఎస్ చర్చలు సఫలమయ్యే నా


**ఖానాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పురపాలక సంఘ ఎన్నికలు ప్రజల వినూత్న తీర్పుతో మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి లేక 12 లో మూడు అధికార కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థి ఒకరు పార్టీలో చేరడంతో నాలుగు స్థానాలు నేరుగా బిజెపి బీఆర్ఎస్ తలో నాలుగు స్థానాలు గెలుచుకొని త్రి ముఖ వ్యూహంలో కొట్టుమిట్టాడుతున్నారు. పురపాలక చైర్మన్ పీఠం ఎవరు దక్కించుకోనున్నారన్నా సందేహం ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి బిజెపి బి ఆర్ఎస్ పార్టీలు కలిసి పీఠాన్ని దక్కించుకునే దిశలో పాచికలు జరుగుతున్నట్లు ఆయా పార్టీ వర్గాల ద్వారా తెలిసింది అయితే రానున్న రోజుల్లో ఈ కలయిక వల్ల రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతపరమైన ఇబ్బందులు ఏమైనా తలెత్తనున్నాయన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది ఈ మేరకు జిల్లా స్థాయిలో కాకుండా అధిష్టాన ముఖ్యులైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో సమాలోచనలు జరిపేందుకు పూనుకున్నట్లు పుకార్లు ఖానాపూర్ లో లేచాయి అయితే బిజెపి బిఆర్ఎస్ పార్టీలు కలిస్తే ఖచ్చితంగా ఖానాపూర్ పురపీఠం దక్కుతుందనేది నగ్నసత్యం కాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా చర్చలు సఫలం అయినట్లయితే చైర్మన్ గిరి కోసం బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ బిజెపి జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్లు తమకంటే తమకని చైర్మన్ పదవిని పట్టుపట్టే స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది దీనికి తోడు నయాబయాన డబ్బులను సమకూర్చుకునే అంశం కూడా చర్చల్లోకి వచ్చినట్లు తెలిసింది ఇది ఇలా ఉంటే అధికార కాంగ్రెస్ పార్టీ చెజికించు కొనే దిశలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది ఇద్దరు సభ్యులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకునేందుకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది ఈ సభ్యుల్లో ఒకరు వచ్చిన ఇప్పుడున్న నలుగురు సభ్యులతో పాటు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎక్స్ ఆఫీషియే ఓటును వినియోగించుకుని పీఠాన్ని దక్కించుకునేలా ప్రయత్నాలు సాగిస్తున్నా రని అధికార పార్టీ వర్గాల్లో చర్చలు సాగుతున్నాయి సమయం ఈనెల 16 సోమవారం వరకే ఉన్నందున బిజెపి బి ఆర్ఎస్ అధికార కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఆది నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకొని ఖానాపూర్ పుర పీఠాన్ని దక్కించుకోనున్నారు వేచి చూడాల్సిందే.

# క్రీడలతో నాయకత్వ లక్షణాలు వికసిస్తాయి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 14, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** క్రీడల ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న సి.ఎం. కప్--2025 జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తదితర అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం సి.ఎం. కప్ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ప్రశాంతత అలవడుతుందని పేర్కొన్నారు. టీమ్‌వర్క్, నాయకత్వం వంటి గుణాలు క్రీడలతో పెరుగుతాయని, కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు.


క్రీడల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని సూచించారు. ఓసారి ప్రయత్నంలో ఫలితం రాకపోయినా నిరుత్సాహపడకుండా లక్ష్యాన్ని చేరేవరకు కృషి కొనసాగించాలని పిలుపునిచ్చారు. సి.ఎం. కప్‌లో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయిలను పూర్తి చేసి జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, రోలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో సిబ్బంది పరిమితులు ఉన్నప్పటికీ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి పథకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని, ఏకాగ్రతతో శిక్షణ పొంది రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా గౌరవ వందనాన్ని కూడా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో రెండు చోట్ల ఎగరక ఫ్లాప్ అయినా ఎంఐఎం పతంగి

**ఖానాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో రెండు చోట్ల పోటీలో నిలిచి ఫ్లాప్ పైన ఎంఐఎం పతంగి గుర్తు(గాలిపటం) అత్యధిక మైనార్టీ ఓటర్లు ఉన్న ఎనిమిదవ వార్డులో ఎంఐఎం అభ్యర్థికి కేవలం 38 ఓట్లు రాగా 12వ ఎస్టీ వార్డులో పోటీ చేసిన అభ్యర్థికి 28 ఓట్లు వచ్చి రెండు చోట్ల డిపాజిట్లు గల్లంతు చేసుకున్నారు నిర్మల్ జిల్లాలో బైసాలో పట్టున్న ఎంఐఎం అలాగే నిర్మల్ మున్సిపాలిటీలో సైతం కొన్ని సీట్లలో పాగా వేసి ఇదే దిశలో ఖానాపూర్ మున్సిపాలి లో బోని చేయాలని గడచిన మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లోను ఎంఐఎం పార్టీ పట్టు నిల్పు కోలేకపోయింది.

## మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి



**నేరడిగొండ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని సావర్గంలో గల విశిష్ట శివాలయాం యొక్క షెడ్డు నిర్మాణాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రాండ్ నుంచి షెడ్డు నిర్మాణం చేసి మందిర ప్రాంగణంలో షెడ్డు ఎంతో అవసరమని భావించి షెడ్డు నిర్మాణన్ని పూర్తి చేశా మని సర్పంచ్ కళ్యాణి మహేందర్ అన్నారు. మహాశివరాత్రి పార్వదినాన్ని పురస్కరించుకొని మండలం లోని సవర్గం గ్రామం లో 286 సంవత్సరాల చరిత్ర కల్గిన శైవ క్షేత్రమైన శివాలయంలో పండగ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున గ్రామ సర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు, ఈ సందర్బంగా అయన మాట్లాడుతు భక్తులు అధిక సంఖ్యలో హాజరై వారి మొక్కులను చెల్లించు కోవాలని కొరరు. ఎంతో మహిమ గల ఈ ఆలయాన్ని దర్శించుకోవాలని భక్తులకు విన్నవించారు. అయనతో పాటు గ్రామసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి

- మంచిర్యాల డిసిపికి ఫిర్యాదు చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్






**మంచిర్యాల, 14, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** నిన్న (శుక్రవారం) వెలువడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అంతరం కాంగ్రెస్ గుండాలు బీజేపీ అభ్యర్థుల పట్ల, కార్యకర్తల పట్ల వ్యవహరించిన తీరు మరియు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల డీసీపీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గూండాలు బహిరంగంగా కత్తులతో బిజెపి అభ్యర్థులు అలాగే కార్యకర్తల పట్ల తీవ్రమైన బెదిరింపులతో తల్వార్లు కత్తులతో దాడులకు దిగే ప్రయత్నం చేశారని అన్నారు. బిజెపి అభ్యర్థి దేగ బాపు పై వారి కార్యకర్తలపై దాడులకు దిగే ప్రయత్నం చేశారని తెలిపారు. హైటెక్ సిటీలో బిజెపి అభ్యర్థి భర్త సురభి రవిని,వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు కిషోర్ రావు బహిరంగ బెదిరింపులకు దిగారని ఆయన అన్నారు. అలాగే హమాలివాడలో 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ తన అనుచరులతో బిజెపి నాయకులు ఆకుల సంతోష్, సాతిని రాజు లను బెదిరింపుల గురి చేశారన్నారు. దొరగారి పల్లెలో బిజెపి అభ్యర్థి, కార్యకర్తలను బెదిరింపులకు గురి చేశారన్నారు.కేవలం ఈ డివిజన్లోనే కాకుండా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో కాంగ్రెస్ గుండాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల, కార్యకర్తల పట్ల తీవ్రమైన బెదిరింపులకు గురిచేస్తూ బహిరంగ దాడులకు పాల్పడే విధంగా వ్యవహరించాలని ఆయన డిసిపి కి వివరించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్లో కాంగ్రెస్ గుండాలు బిజెపి నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడ్డారని మచ్చుకు కొన్ని సంఘటనలు మాత్రమే మీ దృష్టికి తీసుకు వస్తున్నామని ఆయన డిసిపితో స్పష్టం చేశారు. మంచిర్యాల్ లో ఉన్న ప్రశాంతమైన వాతావరణ చెడగొట్టి గూండా, రౌడీ రాజ్యం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి అడ్డుకట్ట వేసి, ఎవరైతే బహిరంగ దాడులకు, బెదిరింపులకు పాల్పడ్డారో వారిపట్ల చర్యలు తీసుకొని ముందు ముందు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన డిసిపికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో సజావుగా పూర్తైన ఓట్ల లెక్కింపు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కట్టుదిట్టమైన బందోబస్తుతో ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్ మరియు దేవరకద్ర మున్సిపాలిటీల్లో నిర్వహించిన ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.




లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకల సక్రమ నిర్వహణ, సిబ్బంది మరియు అధికారుల సకాలంలో చేరిక, అత్యవసర సేవలకు మార్గం సుగమం చేయడం వంటి బాధ్యతలను సమన్వయంతో నిర్వహించారు. ఎన్నికల ముందు రోజు నుండి పోలింగ్, అనంతరం ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను జిల్లా పోలీస్ శాఖ సమగ్ర ప్రణాళికతో అమలు చేసిందని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బంది అప్రమత్తత, సమయపాలన, సమన్వయం కారణంగా ఎక్కడా అంతరాయ పరిస్థితులు తలెత్తలేదని వెల్లడించారు. భారీ బందోబస్తును విజయవంతంగా పూర్తి చేసిన జిల్లా పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. హోంగార్డ్ సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు విధులు నిర్వర్తించిన ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచిందని ఆమె ప్రశంసించారు. జిల్లా పోలీస్ విభాగం సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ విస్తృత బందోబస్తు సునాయాసంగా పూర్తయిందని ఎస్పీ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఈనెల 16వ,తేదీన (సోమవారం)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికే సీఎం క్రీడా కప్

ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 14: గ్రామీణ క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం క్రీడా కప్ అన్ని జోగులాంబ గద్వాల జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి డి,వై,ఎస్,ఓ, కృష్ణయ్య అన్నారు,శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్ నేషనల్ సిబిఎస్ స్కూల్ నందు జిల్లాస్థాయి



బాస్కెట్బాల్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు,విద్యార్థులు క్రీడల తోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో:శ్రీనివాసులు, పిడి నాగేష్ బాబు, సరస్వతి స్కూల్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సతీష్ బషీర్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో వడ్డేపల్లి శ్రీనివాసులు చేరిక

## -వడ్డేపల్లి మున్సిపల్ నుండి 8 మంది కౌన్సిలర్లు చేరిక

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14: కాంగ్రెస్ పార్టీలో వడ్డేపల్లి శ్రీనివాసులు 8మంది కౌన్సిలర్లు చేరిక తెలంగాణ రాష్ట్రమంతట మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11వ తేదీన జరగగా 13వ తారీఖున మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలుపగా ఆ



ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ లో పది వార్డులు ఉండగా 8 వార్డులు సింహం గుర్తు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున వడ్డేపల్లి శ్రీనివాసులు నిర్ణయించిన అభ్యర్థులు 8 వార్డులలో 8 మంది కౌన్సిలర్లుగా గెలవడం జరిగింది.వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ సీఎం నివాసం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీనివాసుల్ నీ 8 మంది కౌన్సిలర్లకు మరియు ఐజ 19 వ వార్డు కౌన్సిలర్ షేక్షావల్లి ఆచారి అభినందించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎంపీ మల్లు రవి,మంత్రి జూపల్లికృష్ణారావు,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ,గద్వాల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగుళాంబ గద్వాల్ జిల్లా స్థాయి సీఎం కప్ 2025-2026 క్రీడాపోటీలు శనివారం ఇండోర్



స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు జిల్లా స్థాయి కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయని,ప్రతి విద్యార్థి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో జోగుళాంబ గద్వాల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమానికి డీవైఎస్ఓ కృష్ణయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించబడ్డాయి. అనంతరం విజేతలకు ఎస్పీ



మెడల్స్,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను,గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్,ట్రాఫిక్ ఆర్.ఎస్సై బాలచంద్రుడు,ఎస్జిఎఫ్ సెక్రటరీ డాక్టర్ తోట శ్రీనివాసులు,వ్యాయామ ఉపాధ్యాయులు వి.శ్రీనివాసులు,బషీర్ స్టేడియం ఇంచార్జి, భరత్,పార్వతమ్మ,అనూష,సుహాసిని,బీసన్న,సతీష్,నగేష్ బాబు,అమ్రేష్ బాబు, నరసింహారాజు,ఆనంద్,వెంకట్రాములు,దేవేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పాలవాయి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

## 100 గొర్రెలకు చికిత్స, పశుపోషకులకు అవగాహన కార్యక్రమం

మల్దకల్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): మల్దకల్ మండలం పాలవాయి గ్రామంలో శనివారం ఎస్ ఎం ఎఫ్ జి (ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) సౌజన్యంతో అందించారు.గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు మాట్లాడుతూ,పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని,అందుకోసం పశుసంరక్షణలో తగిన శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు.ఇటువంటి పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా అలంపూర్ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి.వెంకట్ నారాయణ హాజరై, గొర్రెలు,మేకల యాజమాన్య పద్ధతులపై గొర్రెల కాపరులకు అవగాహన కల్పించారు. శిబిరానికి అవసరమైన మందులను ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది.ఎస్ఎంఎఫ్జీ గద్వాల్ బ్రాంచ్ మేనేజర్ ఉమేష్ సాగర్ మాట్లాడుతూ, ఎస్ఎంఎఫ్జీ 'గ్రామ శక్తి' కార్యక్రమంలో భాగంగా ప్రతి




ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని పాలవాయి పశు వైద్యాధికారి డాక్టర్ ఉష ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 5 పశువులకు చూలు పరీక్షలు నిర్వహించగా,45 పశువులకు పిడుదల మందులు,60 పశువులకు నట్టల నివారణ మందులు,ఖనిజ లవణ మిశ్రమం, బలమందులు పంపిణీ చేశారు.అదేవిధంగా 100 గొర్రెలకు చికిత్స సంవత్సరం మండలంలో ఒక పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ వెంకట్ రాజు,సిబ్బంది యుగంధర్ రెడ్డి,మధు,రాముడు, ఎక్స్ ఎంపీటీసీ రాముడు,వార్డ్ మెంబర్ ఆంజనేయులు,గ్రామస్తులు,ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కంపెనీ సిబ్బంది అశ్విన్ కుమార్,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మున్సిపల్ పదవి ఎవరికి దక్కెను..?

**మున్సిపల్ చైర్మన్ పదవికి ఆశిస్తున్న బీసీ మహిళలు?**
**సీనియర్లకు మున్సిపల్ కుర్చీ వరిస్తుందా....?**
**జూనియర్లకు మున్సిపల్ కుర్చీ వస్తుందా,**
**జూనియర్లకు విశ్వ ప్రయత్నం..... ఫలించే?**

కొల్లాపూర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపల్ పదవి బిసి మహిళలకు కేటాయించడంతో ఈ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ లో ఓ ప్రక్కన సీనియర్ కాంగ్రెస్ నేతలు రాజకీయ నేతలు తమకే పదవి కేటాయించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వనీయసమాచారం. కొల్లాపూర్ లో పట్టణంలో గెలుపొందిన జూనియర్ కాంగ్రెస్ నేతలంతా తమకు తమకు ఈసారి కొల్లాపూర్ మున్సిపల్ పదవి దక్కాలని



ప్రయత్నాలు చేస్తున్నారు ఈతంగంలో కొల్లాపూర్ లో16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా వారిలో మహిళా అభ్యర్థులు ఎనిమిది మంది మహిళలు చైర్మన్ పదవి కోసం ఆశిస్తున్నారు అందులో ప్రధానంగా ఐదు మంది పోటీ పడుతున్నారు కాంగ్రెస్ పార్టీలో గెలుపొందినవారిలో ఎనిమిది మహిళలు ఉన్నారు. వాటి ప్రకారం ఒకటో వార్డులో పసుల సుజాత. రెండో వార్డులో ఉడుత జయలక్ష్మి . ఐదో వార్డులో మేకల రమ్య. ఆరవ వార్డులో రెడ్డి జ్యోతి. ఏడవ వార్డులో స్వప్న శిల్ప. పదమూడోవ వార్డులో వంగ అనూష. 18 వ వార్డులో గౌతమ్ శ్రీదేవి. 19 వార్డులో కాటమొని లహరి. కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలుపొందారు, వీరిలో ప్రధానంగా ఐదు మంది మహిళ అభ్యర్థులు కొల్లాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ పదవి కోసం పోటీపడుతున్నట్లుగా విశ్వనీయ సమాచారం, ప్రధానంగా మేకల రమ్య స్వప్న శిల్ప వంగ అనూష శ్రీదేవి రెడ్డి జ్యోతిలు పోటీ పడుతున్నారు. గతం నుండి కూడా కాంగ్రెస్ పార్టీలో తాముపని చేస్తున్నామని సీనియర్లతో పాటు జూనియర్లు కూడా గత ఎన్నో సంవత్సరాలుగా మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట ఉండి పార్టీ కోసం పనిచేస్తున్నామని తమకు తామే వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట పని చేస్తున్నామని ఆయన ఎటు ఉంటే అటు ఉండి ప్రజలకు అందుబాటులో ఉన్నామని వారు తెలియజేశారు ఈ ఎన్నికల ఫలితాలలో కూడా అధిక శాతం తామే గెలిచామని తమకే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఇవ్వాలని కూడా సభ్యులు ఆశిస్తున్నారు, ప్రధానంగా గత ఎన్నో సంవత్సరాలుగా 11వ వార్డులో ఏ కార్యక్రమం జరిగిన మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచర వర్గంతో పనిచేస్తూ




వార్డులలో చావులకు పెళ్లిళ్లకు శుభ కార్యాలకు గుడికి బడికి చిన్న పెద్ద తేడా లేకుండా సమానత్వంగా కుల మత భేదాలు లేకుండా సమానత్వంగా మానవత్వంతో నా వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ. కాలనీలో ప్రజలకు ఏ సమస్యలు ఉన్న అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఫోను వచ్చిన తక్షణమే వారి సమస్యను పరిష్కరించే విధంగా ప్రజలకు తోడుగా ఉంటున్నాడని వార్డు ప్రజలు వివరిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి కాలనీలో జూపల్లి కృష్ణారావు ఫౌండేషన్ పార్టీ తరపున పనిచేస్తున్నానని ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సాధకబాధకులను పట్టించుకోని వాటిని పరిష్కారానికి ఆయన వంతు కృషి చేస్తారని అవార్డులో ఉన్న ప్రజలు వ్యక్తం చేశారు. వార్డులో ఐదో వార్డులో మేకల రమ్య గత ఎన్నికల సమయంలో ఆరు మాసాలు కొల్లాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గా పనిచేసిన అనుభవం తనకున్నదని తనకు ఈసారి అవకాశం కల్పించాలని కూడా కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ కోసం ఆశిస్తున్నట్లు ఐదో వార్డు ప్రజల సమాచారం 18వ వార్డులో మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ శ్రీదేవి తనక్కూడా అనుభవం ఉన్నదని గత కొన్ని సంవత్సరాలుగా మంత్రి జూపల్లి కృష్ణారావు పార్టీలో పని చేస్తూ ఆయా వార్డుల్లో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పాటు చేసుకొని పనిచేస్తున్నారు పనిచేస్తున్నారని ఆ కాలనీ ప్రజలు ఆశా భావాన్ని వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఆరో వార్డులో రెడ్డి జ్యోతి కూడా ఆ వార్డులో నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని తమకు కూడా అవకాశం కల్పించాలని వార్డు ప్రజలు అభిప్రాయాలు మంత్రి అండదండలతో సమర్థంగా పదవిని చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంటానని తనకే తమకే పదవి వస్తుందన్న ఆశాభావాలతో ఉన్నారు, అలాగే చౌట బెట్ల గ్రామం నుండి 13 వ వార్డు కౌన్సిలర్గా నూతనంగా గెలుపొందిన వంగ అనూష కూడా రాజకీయంగా గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతాల్లో పనిచేస్తూ గ్రామ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అనుభవం తనకున్నదని తన కూడా అవకాశం కల్పిస్తే మంత్రి అండదండలతో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్న ఆశాభావాలు వారిలో వ్యక్తం అవుతున్నది. ఏది ఏమైనా సీనియర్లకు ఇస్తారా జూనియర్లకు ఇస్తారా అన్న అంశాలు ప్రజల్లో మేధావుల్లో చర్చ అంశంగా మారింది, ఏదేమైనా కొల్లాపూర్ మున్సిపల్ పదవి ఈసారి కొల్లాపూర్ పట్టణంలో దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని మేధావి వర్గాలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎవరికి పదవి కట్టబెడతారో వేచి చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్లకు ప్రజలకు మేధావులకు ఉన్నదని కొల్లాపూర్ ప్రజలు తమ ఆశాభావాలను వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి పలువురికి గాయాలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : కర్ణాటక నుంచి శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్తున్న క్రూసర్ ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం విజయపురి జిల్లా కలకేరి మండలం తాళికోట ప్రాంతం నుంచి రెండు క్రూసర్ లలో దాదాపు 20 మంది ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీశైలం దైవ దర్శనానికై బయలుదేరడం జరిగిందని, శనివారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో జడ్చర్ల కోదాడ 167 జాతీయ రహదారైన ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామ శివారులో KA28N8746 నంబర్ గల క్రూసర్ అతి వేగంతో కల్వర్టుకు టీ కొనడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో రాంరెడ్డి (50), ఆయన భార్య మేఘన రెడ్డి (45), మహాదేవి (65) మృతి చెందారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగం వల్లనే ఈ రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. తీవ్ర గాయాలైన వ్యక్తులను వెల్దండలోని యెన్నం హాస్పిటల్ కు తరలించారు. గాయాలు అయిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు.వాహన డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని . 2 గంటలు గడిస్తే శ్రీశైలం చేరుకునే వాళ్ళు. అంతలోనే మృత్యువు వారిని వెంటాడిందని. ఒకే కుటుంబంలో భార్యాభర్తలు మృతి చెందడం అందరినీ కలచివేసింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఊర్కొండ ఎస్ఐ కృష్ణ దేవా తెలిపారు.



# అక్క మహాదేవి గుహలను సందర్శించిన కల్వరాల గ్రామ శివ స్వాములు

## జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

కొల్లాపూర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని కృష్ణానదిలో శ్రీశైలం నుంచి 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న శివ భక్తురాలు అయినా అక్క మహాదేవి గుహలను తెలంగాణ టూరిజం లాంచిలో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో కల్వరాల గ్రామ శివ స్వాములు సందర్శించారు. 14 వ శతబ్దం కు చెందిన అక్క



మహాదేవి గొప్ప శివ భక్తురాలు అని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సమయంలో పెద్ద ఎత్తున్న శివ స్వాములు,భక్తులు ఈ గుహలను సందర్శిస్తారని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో నల్లమల్ల ప్రాంతంలో పర్యాటక రంగా అభివృద్ధి వేగంగా జరుగుతుంది అని వారు అన్నారు.ఈగలపెంట నుంచి అక్క మహాదేవి గుహలకు బోట్ లను ఏర్పాటు చేశామని సంవత్సరం పొడవున ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని టికెట్ ధర 600 రూపాయలు ఉందని కావున భక్తులు, పర్యాటకులు అక్క మహాదేవి గుహలను సందర్శించడానికి ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని వారు తెలియజేసారు.

# శివయ్య దర్శనానికి శివ స్వాములు

కొల్లాపూర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న శివ స్వాములు శనివారం రోజు అయ్యప్ప స్వామి టెంపుల్ ఆవరణలో గురుస్వాములతో



ఇరుముడులు ధరించుకొని తలపై ఇరుముడులు పెట్టుకొని ఆటపాటల చెక్కభజనలతో డీజే సౌండ్ లో శివయ్య పాటలతో శ్రీశైలం శివయ్య దర్శనానికి బయలుదేరిన స్థానిక శివ స్వాములు. శివ స్వాములను శ్రీశైలా మల్లికార్జున స్వామి దర్శనానికి స్థానిక ప్రజలు హారతులు పట్టి శ్రీశైల క్షేత్రంలో ఉన్న శివపార్వతుల దర్శనానికి స్వాములను స్థానిక ప్రజలు సాగనంపారు.

# నల్లమల్లలో క్రీడలకే.. మొదటి ప్రాధాన్యత..!

## - ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ మ్యాచ్ లో హోరాహోరీ పోరు
## - విజేతలకు కప్ తో పాటు ప్రైజ్ మనీ అందజేసిన

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నల్లమల్ల ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించి, క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధంగా క్రీడాకారులను రూపొందించడమే తమ ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. శనివారం అచ్చంపేట కేంద్రంలో ఎన్టీఆర్ రాజీవ్ గాంధీ స్టేడియం లో గత వారం ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కొనసాగుతుంది. ఈ టోర్నమెంట్లో కర్ణాటక,కేరళ,జమ్మూకాశ్మీర్ ముంబాయి, ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంతోపాటు వివిధ రాష్ట్రాల జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. శనివారం ఫైనల్ మ్యాచ్లో బళ్లారి జట్టుతో పాటు మరో జట్టు ఫైనల్ మ్యాచ్లో హోరాహోరీ కొనసాగింది. ఈ మ్యాచ్ ను తిలకించడానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే






వంశీకృష్ణ, అండపల్లి సోదరులు జలంధర్ రెడ్డి రామకృష్ణారెడ్డి హాజరై, ప్రేక్షకులతో కలిసి తిలకించారు. అనంతరం మ్యాచ్లో గెలిచిన టీం కి మెరుగు రమేష్ రెడ్డి అన్నారం టీం కి షీల్డ్ తో పాటు 5 లక్షల ప్రథమ బహుమతి అదేవిధంగా రన్నర్ ఆఫ్ టీం కి 3 లక్షల రూపాయలతో పాటు షీల్డ్ను స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఎండి జలంధర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ జలంధర్ రెడ్డి వారు మాట్లాడుతూ నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయడమే తమ అభిమతం అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ రాజీవ్ గాంధీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్టేడియంలో రూపకల్పన చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోవటం వలన సమానంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆల్ ఇండియా లెవెల్ లో క్రికెట్ టోర్నమెంట్ అచ్చంపేటలో నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రికెట్ టోర్నమెంట్లో మంచి నిర్ణయాలు తీసుకున్న అంపి య ర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మేనేజ్మెంట్ తో పాటు క్రికెట్ కామెంట్రేటర్లకు అభినందనలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్లో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి,నిర్వాహకులు రఘు, చంద్రమోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేనయ్య క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రుద్రేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని దంపతులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14,(ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి వేడుకల సందర్భంగా వరంగల్‌లోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి (వెయ్యి స్తంభాల ఆలయం) లో శనివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె డా. శ్రీగోదా విష్ణురెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు హాజరయ్యారు.

# మెరిడియన్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని, డిసిసి ఇనుగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14,(ప్రజా జ్యోతి) :** మెరిడియన్ స్కూల్ చైర్‌పర్సన్ మాధురి పెసరు ఆహ్వానం మేరకు కుడా చైర్మన్ మరియు హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ఆరేపల్లి లోని మెరిడియన్ స్కూల్ నూతన బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మెరిడియన్ స్కూల్ చైర్‌పర్సన్ మాధురి పెసరుకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఉన్నతమైన ప్రమాణాలతో, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతూ, బ్రాంచ్ ద్వారా మరెందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానం దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం

- ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్
- ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి






**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో దశమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, స్వామివారి కృపతో ఉత్సవాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉదయము నుంచే స్వామివారికి పంచామృత అభిషేకం సహిత రుద్రాభిషేకాలు, రుద్ర హోమం కార్యక్రమంలో విజయ భవనాబుషి, సుశీల రత్నాకర్ రావు, దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసి భక్తులకు అన్న ప్రసాదం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భవనాబుషి, కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల హర్షధ్యానాల మధ్య ముగిశాయి.

# రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు శివపార్వతుల కళ్యాణం

### ఆలయ ప్రధాన పూజారి మత్తగజం పంచాక్షరి

**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ రుద్ర కోటేశ్వర ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం రాత్రి 8:30 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులందరూ సకాలంలో విచ్చేసి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మత్తగజం పంచాక్షరి ఆలయ అర్చకులు తెలిపారు.

# వేయిస్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం





**హనుమకొండ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన రుద్రేశ్వర స్వామి దేవాలయం (వేయిస్తంభాల గుడి)లో మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆగమ శాస్త్రానుసారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవతో వేడుకలు ఆరంభమయ్యాయి. మంగళ వాయిద్యాల నడుమ ఉత్తిష్ఠ గణపతికి హరిద్ర, కుంకుమ విలేపనాభిషేకాలు నిర్వహించి, అనంతరం రుద్రేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిపారు. రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామివారిని నంది వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఎదురుకోలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య సూర్యాలయంలో ఆది దంపతులను ప్రతిష్ఠించి, గణపతి, నవగ్రహ, అష్టదిక్పాలక పూజలు నిర్వహించారు. పుణ్యావాచనం, రుత్వికరణం, పాలిక పూజ, అంకురారోపణ, షోడశోపచార పూజలు, పుష్పార్చనలు నిర్వహించి, పంచగవ్యములతో దేవాలయ ప్రాంగణ శుద్ధి చేపట్టారు. అనంతరం నీరాజనం, మంత్రపుష్పాలు, నివేదనలు సమర్పించారు.

స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి నీలిమ, గోదా విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు - ఉమామహేశ్వరి దంపతులు, రామ్ రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఐదు రోజుల పాటు జరిగే పంచాహ్నిక దీక్షా ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

**యాగశాలలో మహా చండీయాగం :** ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అగ్ని ప్రతిష్ఠాపన చేసి గణపతి, నవగ్రహ, పంచసూక్త పఠనాలతో జయాది హోమాలు నిర్వహించారు. 18 అధ్యాయాలతో లోకక్షేమార్థం తెల్ల ఆవాలు, తోక మిరియాలు, ఇప్పపువ్వు, రక్తచందనం, సుగంధ ద్రవ్యాలతో మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి.అనిల్ కుమార్ పర్యవేక్షించారు. వేదపండితులు భరత్ శర్మ, శ్రీమాన్నారాయణ, ప్రద్యుమ్న శర్మ, గంగు మణికంఠ శర్మలు, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి.

మహాశివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలు, మహాశివరాత్రి మహా పర్వదినాన తెల్లవారుజామున 3.30 గంటలకు మంగళవాయిద్య సేవతో ఉత్తిష్ఠ గణపతి అభిషేకం, రుద్రేశ్వరునికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకాలు కొనసాగనున్నాయి. సాయంత్రం 5.45 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త సింహలగ్న సుముహూర్తంలో శ్రీ రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో 12 మంది వేద పండితుల ఆధ్వర్యంలో పాశుపత పూర్వక మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నారు.

నమక-చమక పఠనాలతో 111 రుద్రాలు, 101 లీటర్ల ఆవుపాలు, 51 కిలోల ఆవుపెరుగు, 21 కిలోల పుట్టతేనె, 11 కిలోల ఆవునెయ్యి, పండ్ల రసములతో మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడుతుంది. శివప్రియమైన సోమవారం రోజునే లింగోద్భవ కాలపూజ రావడంతో భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. రాత్రి జాగరణలో పాల్గొనే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శివనామస్మరణతో ఆలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా మలుస్తున్నారు.

# అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా అమర వీరులకు ఘన నివాళి





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అమర వీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఉపాధ్యాయులు 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి గురించి విద్యార్థులకు వివరించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగస్ఫూర్తి ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల అరెస్పెండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్లు మనందరికీ ఆదర్శప్రాయులు వారి త్యాగం వలననే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాము. విద్యార్థులు చిన్నప్పటి నుంచే, దేశభక్తి, క్రమశిక్షణ సేవాభావం అలవర్చుకోవాలి. అమరవీరుల స్ఫూర్తిని జీవితాంతం గుర్తుంచుకోవాలి అని తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయులు కర్రే తిరుపతి, సరిత, లావణ్య, ఆశా బేగం, కృష్ణ, రమేష్, సరిత, శ్రావణి, శ్వేత, స్వప్న, కవిత, మమత, అనూష, గీత, కావ్య, రమ్య, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సంఘ భవనంలో తెలంగాణ స్టేట్ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులు వ్యవస్థాపకులు తోవీటి సదానందం చారి అధ్యక్షతన వహించారు. సమాఖ్య రిజిస్ట్రేషన్ నంబర్ 1299/2016 గా దాదాపు పది సంవత్సరాలుగా కొనసాగుతోందని మధ్య మధ్యలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యవర్గ ఎన్నికలు జరుపుకున్నామని పేర్కొన్నారు. అయితే సభ్యులందరి సమక్షంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయాలని తీర్మానించి ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పోలోజు రాజుకుమార్ వ్యవహరించారు. నూతన రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షుడు తోవిటి సదానంద చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకారపు రమేష్, పోలోజు రామానుజాచారి, బాణాల శ్రీకాంత్ చారి, ఉపాధ్యక్షురాలు కందుకూరి వనజ, మాచనపెల్లి కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, అదనపు ప్రధాన కార్యదర్శి రామగిరి లింగయ్య, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి పోలోజు రాజ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు రామగిరి నరసింహ చారి, కలకోట శారద, వలబోజు వెంకటరమణ, రాష్ట్ర మీడియా ఇన్చార్జి కందుకూరి మహేష్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుకుట్ల సంపూర్ణ, దుంపేట అరుణ, కందుకూరి జ్యోతి, మాచనపెల్లి రజిత, కోటోజు జ్యోతి రాణి, బండ శంకరయ్య, తదితరులు చర్చించిన ముఖ్య అంశాలు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ షో బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పోరేషన్ లిమిటెడ్ను నిర్వీర్యం చేస్తున్న అంశంపై చర్చించారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 10 సంవత్సరాలుగా సొసైటీలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించి పెండింగులో ఉంచిన విషయంపై చర్చించారు. ప్రస్తుత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలుపై చర్చించారు. 2026. 27 మార్చి బడ్జెట్ సమావేశాల్లో విశ్వబ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పోరేషన్ కు రూ. 1000 కోట్లు కేటాయించి ప్రాథమిక సహకార సంఘాలకు సబ్సిడీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. సమాఖ్య కార్యవర్గ పదవీకాలం ముగియడంతో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించాలని అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోవిటి సదానంగా చారి ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, కోశాధికారి కాసుల కిరణ్ కుమార్, మాట్లాడుతూ, సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎల్కతుర్తిలో మహాశివరాత్రి పండుగ ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అర్చకుల విజ్ఞప్తి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని స్థానిక ఎల్కతుర్తి శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించునున్నట్లు ఆలయ అర్చకులు నందనం రవి తెలిపారు. ఆదివారం ఉదయం నుంచే ప్రత్యేక అర్చనలు రుద్రాభిషేకాలు, లింగోత్పత్తి సమయపు మహాపూజలు నిర్వహించబడతాయి. మధ్యరాత్రి లింగోత్పత్తి మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపి భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం స్వామివారికి మహాభిషేకం అలంకరణ, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం, జాగరణ, శివనామ స్మరణ చేయడం ద్వారా అపారమైన పుణ్య ఫలాలు లభిస్తాయని అర్చకులు నందనం రవి వివరించారు. ఈ పర్వదినంలో స్వామి వారి దర్శనం చేసుకుంటే పాపక్షయం, ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు కోరారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.


# నర్సంపేట మునిసిపల్ చైర్మన్‌గా గౌడ్‌ను నియమించాలి

- మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్



**నర్సంపేట ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గంలో బీసీలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని మునిసిపల్ చైర్మన్ పదవిగా నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో మోకుదెబ్బ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 వేలకు పైగా గౌడ కులస్తులన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యధికముగా సర్పంచ్‌లు గౌడ కులస్తులు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్ర మైన నర్సంపేట మునిసిపల్ చైర్మన్‌గా గౌడ కులస్తుని నియమించడం వల్ల రాబోయే ఎం పిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతుతో మెజారిటీ స్థానాలు గెలుపుకు గౌడ సంఘం మద్దత్తు తెలుపుతుందన్నారు. ఈ నెల 16 న జరిగే నర్సంపేట మునిసిపల్ చైర్మన్ ఎన్నికలో గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులుసొల్తీ సారయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జనగాం మల్లికార్జున్ గౌడ్, పుల్లూరి కుమారస్వామి గౌడ్, పోశాల రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాల శివాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి





**పర్వతగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్ చీదురు శంకర్ పర్వతగిరి గ్రామంలోని ప్రసిద్ధ పర్వతాల శివాలయం వద్ద జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి పూర్తి చేయిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా తాగునీటి సదుపాయం, విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్డు మరమ్మతులు, ఆలయ పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు భద్రత చర్యలు కూడా కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున వేలాది మంది భక్తులు శివాలయాన్ని సందర్శిస్తారు. అందువల్ల ప్రతి భక్తుడు సుఖసంతోషాలతో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తాం అని తెలిపారు.



# ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో కొండూరు విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.
- మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షతన గాదె ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానములో కొండూరు విద్యార్థిని కొమ్ము శిరీష, రెండవ స్థానంలో కొండూరు విద్యార్థిని మండల శ్రావ్య మూడవ స్థానంలో మైలారం విద్యార్థి సిహెచ్ సుహాస్ రాజ్ నిలిచి నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాస్ అభినందిస్తూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

# శివ.. శివా... నీళ్లు ఇలా.. పుణ్యస్నానాలు ఎలా...?

## భక్తితో మునిగితే...రోగాలు అంటేలా ఉన్నాయి..!

## వాడపల్లి సంగమ క్షేత్రం వద్ద కలుషితం అయిన కృష్ణా-మూసీ నదుల నీళ్లు భయాందోళనలో భక్తులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం.. పవిత్రంగా నదుల్లో పుణ్య స్నానాలు చేద్దామంటే.. విపరీతమైన కాలుష్యంతో కలుషిత కాసారాలుగా మారాయినదీ జలాలు .. ఈ పరిస్థితుల్లో పుణ్యం వస్తుందని నదుల్లో స్నానాలకు దిగితే.. పుణ్యం మాట ఎట్లున్నా... రోగాలు రావడం తథ్యం అంటూ భక్తులు భయపడుతున్న పరిస్థితి దామరచర్ల మండలం సంగమ క్షేత్రమైన వాడపల్లి వద్ద దర్శనమిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉన్న వాడపల్లి పవిత్ర కృష్ణ – మూసీ నదుల సంగమ క్షేత్రంగా విరాజిల్లుతుంది. పర్వదినాలలో తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. కానీ కొంతకాలంగా కృష్ణ,మూసీ నదులు కాలుష్యంతో నిండిపోయి నీరంతా పచ్చగా మారి దుర్గంధం వెదజల్లుతుంది. తాగునీరు గానే కాకుండా, వాడుకునేందుకూ పనికి రాకుండా పోయాయని పరిసర గ్రామాల ప్రజలు కొంతకాలంగా గగ్గోలు పెడుతూనే ఉన్నారు. పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిలిచిపోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందని, దీంతో నది నీటిని స్నానానికి వాడినా ఒళ్లంతా దురదలు, దద్దుర్లు తో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దైవ దర్శనానికి,పిత్ర కార్యాలకి సంగమ క్షేత్రానికి వస్తున్న భక్తులు నదుల్లో స్నానాలు చేయాలంటే నీటిని చూసి భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. కానీ పవిత్ర స్నానాలు ఆచరించేందుకు నది జలాలు అనుకూలంగా లేకపోవడంతో పరిస్థితి ఏమిటన్నది అగమ్యగోచరంగా మారింది. దీనికి తోడు దేవాలయం వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అధికారులు చేపట్టకపోవడంతో కలుషిత నది నీటిలో పుణ్యస్నానాలు ఎలా శివయ్యా అంటూ భక్తులు ఆందోళనతో శివుని వేడుకుంటున్నారు. పరిస్థితిని చక్కదిద్దాలంటూ అధికారులను వేడుకుంటున్నారు.





# మంచి మనిషిని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం ,ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి: మంచి వ్యక్తిత్వం మనసున్న మనిషిని కోల్పోయామని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రణబోతు బిక్షమారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కోదాడ



మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన మనిషిని కోల్పోవడం బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిచారు అనంతరం అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కూడా అనారోగ్య కారణంగా మరణించడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య తవణం వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న జానిమియ రామ నరసయ్య ఖాసిం పుల్లయ్య సంజీవరెడ్డి వెంకట రాములు వెంకటేశ్వర్లు జమాల్ సాహెబ్ నాగుల్ మీరా క్రాంతి కుమార్

# కోరికొప్పుల దంపతులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కోరుకుప్పల కిష్టయ్య, గ్రామ 10 వ వార్డు సభ్యురాలు కోర కొప్పుల సావిత్రమ్మ బిఆర్ఎస్ పార్టీకి శనివారం రాజినమా చేశారు. ఈ సందర్భంగా మీడియా ముందు వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ ముందుకు పోవడానికి ఎంతో కృషి చేశానన్నారు. గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక మనస్థాపానికి గురై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. గతంలో కోమిరెడ్డి జనార్దన్ రెడ్డి పీరియడ్లో కోపరేటివ్ డైరెక్టర్ గా, నీటి సంఘం చైర్మన్ గా, పనిచేశాన



న్నారు. కొంతమంది నాయకులతో టిడిపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. 20 సంవత్సరాలు నుండి పార్టీకి అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోబితానికి కృషి చేశామన్నారు. పార్టీ కోసం పనిచేసినందుకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఎంపీటీసీగా అవకాశం ఇచ్చి గెలిపించారన్నారు. అదేవిధంగా గెలిచిన వెంటనే మాజీ వైస్ ఎంపీపీగా పెద్ద పదవి ఇచ్చారన్నారు. పదవి చేసినా అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నాకు పదవి కట్టబెట్టారన్నారు. పార్టీ ఎప్పుడు నన్ను మోసం చేయలేదన్నారు. కానీ కొందరి నాయకుల వల్ల ఆ పార్టీకి రాజానామ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎప్పుడు ద్రోహం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటినుండి బిఆర్ఎస్ పార్టీకి నాకు ఎలాంటి సంబంధం లేదని ఆవేదనతో అన్నారు.

# విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు అందజేత

ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మొగల గాని నర్సింలు



స్కూల్ డ్రెస్సులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ ఉమా శంకర్ స్వామి దేవాలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామస్ ఉప సర్పంచ్ సైదాపురం మౌనిక, మహిళలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడి వద్దకు వెళ్లే దారిలో గుంటలు పూడ్చిన సర్పంచ్

నూతనకల్, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సౌనమ్మ గుడి నుండి మల్లన్న గుడి వద్దకు వెళ్లే మట్టి దారి ఇటీవల గుంతలు ఏర్పడి భక్తులకు ఇబ్బందిగా మారింది. మల్లన్న పండుగ సందర్భంగా గుడికి వచ్చే భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు శనివారం వెంటనే స్పందించారు.సర్పంచ్ టక్టర్లతో మట్టిని తొలగించి గుంతలను మట్టితో పూడ్చి, దారిని సరిచేశారు. డోజర్ సహాయంతో పోసిన మట్టిని సమతలంగా మార్చారు. దీంతో పండుగ రోజున భక్తులు సౌకర్యంగా గుడికి చేరుకునేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామ ప్రజలు సర్పంచ్ తక్షణ చర్యను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు



# భూమి, భుక్తి, ఉపాధి కోసం పోరాటమే మా లక్ష్యం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

మునగాల, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మునగాల మండలం చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని, ముఖ్యంగా జగన్నాధపురం గ్రామం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విశిష్ట స్థానం సంపాదించింద భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేక మంది ప్రాణాలు అర్పించారని, భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన పలువురు ముఖ్యపాత్ర పోషించారని ఆయన స్మరించారు. ప్రజలు ఓటు వేసి అధికారంలోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలు చేస్తోందని, తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద కార్పొరేట్ వర్గాలకు కేంద్రం అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో కూడా సమగ్ర ఉచిత విద్యను అమలు చేయాలని సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణమే సీపీఎం లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం ఎర్రజెండా కింద పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రేపు జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సీపీఎం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి ఎర్రజెండాకు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, ములకపల్లి రాములు, డి వైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సర్పంచ్ బొల్లం యమున, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరావు, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, కొండారెడ్డి,సుందరయ్య,గోపయ్య శాఖ కార్యదర్శి లు బుత్తం వెంకన్న,దైద సైదులు, ఎస్కే ఖాజాబి ఖాదర్ సైదులు,కలకొవ సర్పంచ్ వెంకటాద్రి,నర్సింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ప్రజల విజయం

## వనపర్తి లక్ష్మి నారాయణ

కోదాడ రూరల్ ఫిబ్రవరి 14:( ప్రజాజ్యోతి ) కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పట్ల నమ్మకం ఉంచి, అభ్యర్థులను ఆశీర్వదించిన ఓటర్లకు మరియు పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మి నారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోదాడ మున్సిపాలిటీ లోని 5వ, 9వ మరియు 10వ వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన ఆయా వార్డుల ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధిని కాంక్షించి తమ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా, పట్టణంలోని మిగిలిన వార్డులలో పార్టీ విజయం కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ యోధులు, నాయకులు మరియు మద్దతు తెలిపిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీ పటిష్టత కోసం పని చేసిన వారి కృషి వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు.5వ, 9వ, 10వ వార్డుల నుండి ఘన విజయం సాధించిన కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, చీమ నరేష్, ముగ్గురు బిఆర్ఎస్ అభ్యర్థులకు వనపర్తి లక్ష్మి నారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డుల అభివృద్ధికి నిరంతరం తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.




# బీసీల సింహ గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నాంపల్లి, ఫిబ్రవరి,14(ప్రజా జ్యోతి):
మండలంలోని చలిదొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో బీసీల సింహ గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు తీగల అశోక్ కుమార్, తెలంగాణ



అమరవీరుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం మాట్లాడుతూ ఈ నెల 22న హైదరాబాదులో జరిగే బీసీల సింహ గర్జన విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రక్షణ చట్టాల మాదిరిగానే బీసీలకు కూడా ప్రత్యేక రక్ష సమాజంలో బీసీలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని, బీసీల రక్షణ కోసం చట్టాన్ని అమలు చేయాలని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యత, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు సన్మానం

ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఆలేరు పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా



కలిసి ఆలేరు మున్సిపాల్ పీఠం కాంగ్రెస్ పార్టీకి కైవసం చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదిరెడ్డి, బీర్ల ఫౌండేషన్ మండల అధ్యక్షులు లగ్గాని కుమార్, ఓబిసి మండల అధ్యక్షులు మందారపు మధు, గ్రామ శాఖ అధ్యక్షులు భీమ గాని శ్రీనివాస్, అడ్వకేట్ భీమ గాని హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలి

## రాచకొండ దర్గాలో పూజలు చేసిన అభిమానులు

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) :
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కోరుతూ రాచకొండ లోని హజరత్ గాలిబ్ షాహీద్ దర్గా లో ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఉరుసు ఉత్సవాల సందర్భంగా దర్గాను దర్శించిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు మాధవన్ జంగయ్య గౌడ్, కేజీ ఎం 9 టీవీ చైర్మన్ మహమ్మద్ వాహీద్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ నాయక్ లు దట్టి సమర్పించారు. మళ్లీ ఉరుసు ఉత్సవాలకు మంత్రి హోదాలో రాజగోపాల్ రెడ్డి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ నాయకుడు ఆంబోతు రాములు నాయక్, మాధగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సంగోజిపేట్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**బాన్సువాడ ఆర్సి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** బాన్సువాడ మండలంలోని సంగోజిపేట్ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. సంఘ సభ్యుల సమక్షంలో అధ్యక్షుడిగా శేకోళ్ల శ్రీకాంత్, కార్యదర్శిగా జింక సాయిరాం, ఉపాధ్యక్షుడిగా పోశయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దేశాయ్‌పేట్ ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి నేరే నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షుడు గైని రవి నూతనంగా ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు.నాయకులు మాట్లాడుతూ సంగోజిపేట్ గ్రామంలో నూతనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విగ్రహ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సంఘ సభ్యులకు సూచించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక చైతన్యం కోసం యువజన సంఘం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నే చిన్న సాయిలు, కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, మండల ఉపాధ్యక్షుడు పోతురాజు సాయిలు, డివిజన్ నాయకులు పరిమెల సాయిలు, పోతురాజు లింగం, కోనాపూర్ సాయిలు, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు సాయిబాబా, నర్సింలు, సురేష్, శంకర్, చిన్న సాయిబాబా, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్ గ్రామంలో శివరాత్రి వేడుకల సందడి



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి** శివపార్వతుల, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణోత్సవానికి ఘన ఏర్పాట్లు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివుడు--పార్వతి దేవి మరియు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణోత్సవానికి గ్రామంలో భక్తి పరవశ వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచి, ప్రత్యేక అలంకరణలు చేసి, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ పందిరి వేసి, కళ్యాణోత్సవం ఘనంగా జరగేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాలలో చేతులు కలిపారు. దేవాలయ నిర్వాహకులు ప్రధాన అర్చకులు.దేవి ప్రసాద్ ఆచార్యులుప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజు రాత్రి జాగరణ, భజనలు, కళ్యాణ మహోత్సవం నిర్వహించబడనున్నాయని, భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వాదాలు పొందాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, “ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం మా బాధ్యత. శివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొనడం ఆనందంగా ఉంది” అని పేర్కొన్నారు. మొత్తంగా గర్గుల్ గ్రామంలో శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)కు అక్రిడిటేషన్ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు శనివారం కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో టిజేఏ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కృషి, టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు పట్టుదల, రాజేంద్రనాథ్, గోరి, తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ కమిటీ సహకారంతో విజయం సాధించడం హర్షనీయన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, కృషి చేస్తామని జర్నలిస్టులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు సడక్ సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొడకల గోవర్ధన్, సభ్యులు నక్క సిద్ధ రాములు, వింజమూరు వెంకటేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, నక్క మల్లేశం, శ్రీధర్, సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**సదాశివనగర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని “పుడమి తల్లిని కాపాడుకుందాం” అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు పుడమి తల్లికి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి మన జీవనాధారం అని, చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ వంటి చర్యల ద్వారా భూమిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించడం అవసరమని, విద్యార్థులే భవిష్యత్‌లో పర్యావరణ రక్షకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ భూమాతకు తమ బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

### మహాశివరాత్రికి ముస్తాబైన
## తాండూర్ త్రిలింగ రామేశ్వర ఆలయం

– అన్ని ఏర్పాటు చేసిన ఆలయ నిర్వాహకులు
– కన్నుల పండువగా జరుగనున్న శివపార్వతుల కల్యాణోత్సవాలు





**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోని ప్రముఖ శైవ క్షేత్రం ముచ్చటైన మూడు లింగాలైన తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.రంగురంగుల విద్యుద్ధీపాలతో ఆలయాన్ని అలంకరించారు.నేడు నిర్వహించే శివ పార్వతుల కళ్యాణంతో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని,రేపు ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన ఉంటుందని, మంగళవారం రథోత్సవం నిర్వహించి,బుధవారం పూర్ణాహుతితో ఉత్సవాలు ముగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉండడంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సోకార్యార్థం మేరకు ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఉంటుందని, మండలంలోని తాండూర్ గ్రామప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్నటువంటి సమస్త గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ త్రిలింగేశ్వరుడి ఆశీస్సులను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఇస్రోజీవాడి అంగన్వాడి
# సెంటర్లో బాలల ఆరోగ్యానికి పెద్దపీట



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి** పుట్టిన నాటి నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు15 మంది పిల్లలకు టీకాల పంపిణీ -- ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయంకామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టిన నాటి నుంచి 6 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను ప్రమాదకరమైన అంటువ్యాధుల నుండి రక్షించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ టీకా కార్యక్రమంలో భాగంగా ఈ టీకాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఏఎన్ఎం కవిత సమర్థవంతంగా నిర్వహించగా, అంగన్వాడి టీచర్లు కృపారాణి, భాగ్యలక్ష్మి, ఆయమ్మ భార్గవి, ఆశ వర్కర్లు సావిత్రి, కల్పన సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం 15 మంది చిన్నారులకు అవసరమైన అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందజేశారు.టీకాల వల్ల పోలియో, మీజిల్స్, డిఫ్తీరియా, టెటానస్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణ లభిస్తుందని ఆరోగ్య సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలలో టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి తల్లి-తండ్రి తమ పిల్లలకు నిర్ణీత కాలపట్టిక ప్రకారం తప్పనిసరిగా టీకాలు వేయించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమానికి గ్రామంలోని తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పూర్తి సహకారం అందించారు. ఆశ వర్కర్లు సిబ్బంది ముందస్తుగా సమాచారం అందించడంతో పిల్లలను సమయానికి తీసుకొచ్చి టీకాలు వేయించారని తెలిపారు. గ్రామంలో బాలల ఆరోగ్యంపై ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇస్రోజీవాడి గ్రామంలో తల్లి-శిశు సంక్షేమ కార్యక్రమాలు, పోషకాహార అవగాహన శిబిరాలు, ఆరోగ్య పరీక్షలు మరింత విస్తృతంగా నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. చిన్నారుల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తు అని, అందుకు అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు.

## మెండోరాలో తారు రోడ్డు పనులకు శ్రీకారం





**మెండోరా: ఫిబ్రవరి /14 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో మంజూరైన తారు రోడ్డు నిర్మాణ పనులకు మెండోరా మండల కేంద్రంలో శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. నెహ్రూ కాలనీ నుండి వివేకానంద విగ్రహం వరకు గతంలో ఆగిపోయిన తారు రోడ్డు పనులను సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, తారు రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గిపోతాయని, గ్రామ అభివృద్ధికి ఈ రోడ్డు కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు పనుల ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ



**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ పిప్పెర అనిల్ కుటుంబ సభ్యులను రాష్ట్ర సహకార చైర్మన్ మానల మోహన్ రెడ్డి శనివారం పరామర్శించారు.ఇటీవల అనిల్ సతీమణి మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట సర్పంచ్ ఏనుగందుల శైలెందర్,తిప్పిరెడ్డి శ్రీనివాస్,బొనగిరి భాస్కర్,కొమ్ముల రవీందర్, సుంకరి విజయ్ కుమార్, అవారి సత్యం,ఏలేటి మోహన్ రెడ్డి,బద్దం రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భీంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

– నూతన కౌన్సిలర్ సంటి లత, జెజె నర్సయ్య



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి,14** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంటి లత, జె.జె. నర్సయ్య శనివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లను అభినందించిన సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని నమ్మి విజయం అందించిన భీంగల్ పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పరిపాలన అందించడమే తమ లక్ష్యమని కౌన్సిలర్ తెలిపారు.

## మహాశివరాత్రి జాతరకు భారీ ఏర్పాట్లు

– శ్రీలొంక రామలింగేశ్వర ఆలయాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు







**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి,14 (ప్రజా జ్యోతి)** సమహాశివరాత్రి సందర్భంగా సిరికొండ మండలానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవం, జాతర వేడుకలను పురస్కరించుకుని శనివారం పోలీస్ అధికారులు ఆలయ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ జాతర ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాల రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లు, క్యూ లైన్ల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. జాతర రోజున భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, భక్తులు సక్రమంగా క్యూలైన్‌లో నిలబడి స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జె. రామకృష్ణ మాట్లాడుతూ, “వచ్చే భక్తులు వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. తొక్కిసలాటలకు తావులేకుండా క్రమశిక్షణ పాటించాలి. క్యూ లైన్లలో సహనంతో నిలబడి స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. పోలీస్ శాఖ సూచనలకు సహకరించాలి” అని కోరారు.దమహాశివరాత్రి సందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవం, జాతర వేడుకలను భక్తులు భద్రంగా, ప్రశాంతంగా ఆస్వాదించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

### యువతే లక్ష్యం
## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

– నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
– హాజరైన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐపీఎస్










**నిజామాబాద్ రూరల్, ఫిబ్రవరి: 14 (ప్రజాజ్యోతి)** యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజంలో అందరి బాధ్యత అని పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ పట్టణ కేంద్రంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోధన్‌లోని రమాకాంత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ (మాదకద్రవ్యాలు) ప్రభావం వ్యక్తిగత జీవితానికే కాదు కుటుంబాలు, సమాజంపైనా తీవ్రమైన దుష్ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, సరదాగా లేదా స్నేహితుల ప్రలోభాలకు లోనై మొదలయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారి చదువు, కెరీర్, భవిష్యత్తును నాశనం చేస్తుందని చెప్పారు.డ్రగ్స్ కారణంగా ఆరోగ్య సమస్యలు, మానసిక అస్థిరత, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. మత్తు పదార్థాల ప్రభావంతో యువత తప్పుదోవ పట్టి నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. డ్రగ్స్ సరఫరా చేయడం, వినియోగించడం లేదా సహకరించడం కూడా చట్టపరంగా శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి సమయానికి మార్గనిర్దేశం చేయాలని కోరారు.“డ్రగ్ ఫ్రీ తెలంగాణ” సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన కమిషనర్, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వడానికి లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మహిళల భద్రత అంశాలపై కూడా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ శ్రీమతి కవితా రెడ్డి, ట్రెజరర్ కేతం సంతోష్, జాయింట్ సెక్రటరీలు దుష్యంత్, డాక్టర్ శిరీష్, హితిన్ భీమాని, డాక్టర్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొడాలి కిషోర్, సాంబిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్‌హెచ్‌వో వెంకటనారాయణ, బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రుద్రూర్ సీఐ కృష్ణతో పాటు ఎస్సైలు భాను ప్రకాష్, సందీప్ (నార్కోటిక్), మనోజ్, మహేష్, భాస్కర్, మచ్చుంధర్ రెడ్డి హాజరయ్యారు. సుమారు 1500 మంది కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భర్త మరణాన్ని భరించలేక భార్య ఆత్మహత్య

– చిన్న చింతకుంటలో గ్రామంలో ఘటన



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) భర్త మరణాన్ని జీర్ణించుకోలేక భార్య చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ మండలంలోని చిన్న చింతకుంట గ్రామంలో శనివారం వెలుగుచూసింది. ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మి (58) భర్త శివరాములు గత నాలుగు నెలల క్రితం మరణించాడు. అప్పటి నుంచి లక్ష్మి తీవ్ర మనోవేదనకు గురై మనస్తాపంతో బాధపడుతుండేది. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో లక్ష్మి గ్రామ సమీపంలోని చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. చెరువు గట్టుపై లక్ష్మి చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి చెరువులో వెతికినప్పటికీ చీకటి పడటంతో గాలింపు నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో చెరువు వద్దకు వెళ్లి చూడగా లక్ష్మి మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చి తెలియదుతు కనిపించింది. తండ్రి మరణంతో తీవ్ర మనోవేదనకు గురై తన తల్లి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి కుమారుడు సాయి తేజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

# పర్యావరణ పరిరక్షణకు 'పరిశోధనలే' కీలకం

– బివిఆర్ఐటి కళాశాలలో ఘనంగా ముగిసిన జాతీయ సదస్సు
– ముఖ్య అతిథిగా భూ విజ్ఞాన శాఖ సలహాదారు జగ్వీర్ సింగ్



నర్సాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సుస్థిర అభివృద్ధి సాధించాలంటే పర్యావరణ, అంతరిక్ష శాస్త్రాల్లో లోతైన పరిశోధనలు అవసరమని కేంద్ర భూ విజ్ఞాన శాఖ సలహాదారు, శాస్త్రవేత్త డాక్టర్ జగ్వీర్ సింగ్ పేర్కొన్నారు. నర్సాపూర్ మండలంలోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరిగిన 'వాతావరణం, అంతరిక్షం, పర్యావరణ శాస్త్రాల పురోగతి' జాతీయ సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జగ్వీర్ సింగ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం, మత్స్యకార రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి వచ్చిన దాదాపు 70 పరిశోధనా పత్రాలను ఈ సదస్సులో సమర్పించారు. వాయు కాలుష్యం – మానవ ఆరోగ్యంపై ప్రభావం, అంతరిక్ష వాతావరణం వంటి కీలక అంశాలపై శాస్త్రవేత్తలు, పరిశోధకులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రాథమిక శాస్త్రాలకు, ఆధునిక సాంకేతికతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ సదస్సు విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, విభాగాధిపతి మృణాలిని శశాంక, ఆర్గనైజింగ్ సెక్రటరీ సలౌద్దీన్, కళాశాల మేనేజర్ బాపిరాజు, టీఎల్ఎన్ సురేష్, ఏఓలు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ

# అభ్యర్థిగా సానియా ఖదీర్ ఘన విజయం



జహీరాబాద్, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గం మున్సిపాలిటీలో రెండవ వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సానియా ఖదీర్ ఘన విజయం సాధించారు. ప్రజల నమ్మకాన్ని సంపూర్ణంగా గెలుచుకుని భారీ మెజార్టీతో కౌన్సిలర్‌గా ఎన్నికైన సానియా ఖదీర్‌కు వార్డ్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార హామీలు ఇచ్చిన ఆమె నిజాయితీ, సేవాభావం ఈ విజయానికి కారణమని స్థానికులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానా లను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజల మద్దతు కూడగట్టడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పార్టీ నాయకులు ప్రశంసించారు. విజయం అనంతరం మాట్లాడిన సానియా ఖదీర్ తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజల సేవలో ఉంటానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఈ ఘనవిజయంతో జహీరాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## శిబిరం నుండి మున్సిపల్‌కు గెలుపు ధ్రువీకరణ

# పత్రాల కోసం మెదక్ వచ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 14: మెదక్ పట్టణంలో జరిగిన ఎన్నికలలో నువ్వా నేనా అనే రసవత్తర పోటీలో గెలిచిన అభ్యర్థులను కాంగ్రెస్ కట్టుదిట్టం చేసింది.కాగా గెలుపు ధృవీకరణ పత్రాలు తీసుకోవడానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు శిబిరం నుండి శనివారం మెదక్ మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఉప్పల రాజేష్, శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్ ,రాగి అశోక్ లు ఉ న్నారు. కౌన్సిలర్ గా గెలిచిన సర్టిఫికెట్లు తీసుకున్నా అనంతరం వారందరు వచ్చిన కార్లలోనే శిబిరానికి తరలి వెళ్లారు.

## ఏరియా ఆస్పత్రిలో డయాలిసిస్ కేంద్రాన్ని సందర్శించిన

# రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధులు









నారాయణఖేడ్ పిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం డయాలిసిస్ కేంద్రాన్నీ రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధులు సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలు మరియు చికిత్సలు గురించి వాకబు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రాష్ట్ర డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ బి. శ్రీనివాస్, సి ఎచ్. రాజు, రాజీవ్ ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ జి. విజయ భాస్కర్ డయాలిసిస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధం

- దారులన్నీ ఏడుపాయలకే
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యంత్రాంగం
- జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్













మెదక్ జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) : పిబ్రవరి 14: తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత దర్శనార్థమై మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జరిగే మహా జాతరకు లక్షలలో భక్తులు విచ్చేసి దుర్గామాతను దర్శించుకుని పునీతులవు తారు.జాతర సందర్భంగా ఉ పవాస దీక్ష చేపట్టిన భక్తులు ఆదివారం ఏడుపాయల మంజీరా నదిలో స్నాన ఆచరించి దీక్షను విరమింప చేస్తారు. పెద్ద ఎత్తున జరిగే మహా జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రానుండడంతో దారులని ఏడుపాయలకే. జిల్లా నలుమూలల నుండి కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక , హైదరాబాద్ జంట నగరాల నుండి విచ్చేయనున్న భక్తులతో ఏడుపాయల ప్రాంగణం అంతా కిటకిటలాడనుంది. ఏడుపాయల జాతర ఆవరణలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ మెంచ్ నగేష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖలను సమన్వయం చేస్తూ సకల సౌకర్యాలు పూర్తి చేసినట్లు చెప్పారు.ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోప తండోలుగా తరలి వస్తారని. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. జాతరకు 10 లక్షలకు పైగా భక్తులు దుర్గ భవాని మాతను దర్శించుకోను న్నట్లు ప్రాథమిక అంచనా వేసామని అన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించింది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి, క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు గత జాతర అనుభవాలను పరిగణన లోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశామని వివరించారు. జాతరకు లక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు కార్మికులను ఎర్పాటు చేసిందన్నారు. శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ , చర్యలు చేపట్టింది. వేల పోలీస్ సిబ్బందితో సిసి కెమెరాలు, జాతర పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ ' స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి ఆలయ కార్యనిర్వాహణాధికారి రమేష్, సిబ్బంది సూర్య శ్రీనివాస్ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

**ఏడుపాయల ఆలయం ప్రత్యేకత?**

తెలంగాణ రాష్ట్రంలోని ఏడుపాయల దుర్గా భవానీ ఆలయం దుర్గా భవానీ దేవతకు అత్యంత గౌరవనీయమైన పుణ్యక్షేత్రం. ఏడుపాయలు అనేక సహజ రాతి నిర్మాణాలతో కూడిన అసాధారణ ప్రదేశం . శివరాత్రి మరియు మాఘ అమావాస్య రోజున, స్థానికులు జాతర జరుపుకుంటారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి వద్ద మంజీర నది ఏడు పాయలుగా చీలి ప్రవహించే ప్రదేశంలో వెలసిన మహిమాన్విత క్షేత్రమే ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం. మహాభారత కాలం నాటి సర్పయాగం, గంగాదేవి ఏడు పాయలుగా పారడం, ఏడుగురు ఋషుల పేర్లతో ఉన్న ఈ నదులు దుర్గమ్మ పాదాలను తాకడం ఈ క్షేత్ర ప్రత్యేకత. 12వ శతాబ్దపు చరిత్ర కలిగిన ఈ ఆలయంలో వనదుర్గమ్మ రూపంలో అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్నారు.

**ఏడుపాయల దుర్గమ్మ చరిత్ర మరియు విశేషాలు:**

క్షేత్ర పురాణం: అర్జునుడి మునిమనమడైన జనమేజయుడు తన తండ్రి పరీక్షిత్తు మరణానికి కారణమైన సర్పాలను అంతం చేయడానికి 'సర్పయాగం' నిర్వహించాడు. ఆ సమయంలో గరుత్మంతుడు పాములను తెస్తుండగా, వాటి రక్తం ఏడు పాయలుగా చీలి, ఆ ఏడు పాయలు వనదుర్గామాత పాదాలను తాకుతూ మంజీర నదిలో కలిశాయని స్థల పురాణం చెబుతోంది. ఏడు పాయల పేర్లు: ఈ ఏడు నదులు జమదగ్ని, విశ్వామిత్ర, వసిష్ఠ, అత్రి, కశ్యప, భరద్వాజ మరియు గౌతమ అనే ఏడుగురు ఋషుల పేర్లతో ప్రసిద్ధి పొందాయి. శక్తి స్వరూపిణి: ఇక్కడ దుర్గామాత వనదుర్గా భవానిగా, పచ్చని అడవి మధ్య రాతి గుహలో కొలువై ఉన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి అందాల మధ్య ఈ ఆలయం నెలకొంది.జాతర విశేషం: ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మరియు మాఘ అమావాస్య సందర్భంగా ఇక్కడ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర జరుగుతుంది.ప్రాముఖ్యత: తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి కూడా లక్షలాది మంది భక్తులు ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుంటారు. నది నీటిలో స్నానం చేసి అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. మెదక్ పట్టణానికి సుమారు 14–20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం, ప్రకృతి ప్రేమికులకు మరియు భక్తులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం.

# నేడు రుద్రేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు


## మహాశివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు






కొండపాక, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన కొండపాకలోని రుద్రేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలు మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. శివభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదాన వితరణ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజన–కీర్తనలు దేవాలయాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని కుకునూరుపల్లి, దుద్దెడ, మర్పడగ, శిరసనగండ్ల, బందారం గ్రామాల్లోని పురాతన శివాలయాలను సుందరంగా అలంకరించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. కొండపాకలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14, 15, 16 తేదీల్లో వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం బ్రహ్మోత్సవాల జ్యోతి ప్రకాశనం నిర్వహించారు. అనంతరం మహాన్యాస పూర్వకంగా శత రుద్రాభిషేకం జరుగుతుంది. అదే రోజు రాత్రి 8 గంటలకు ప్రముఖ గాయకుడు మరుమాముల శశిధర్ శర్మ ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి రుద్రేశ్వరుడికి సంతతధార మహాభిషేకం, రుద్ర హవనం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి లింగోద్భవ కాలంలో స్వామివారి సేవతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవాల ముగింపు రోజైన సోమవారం ప్రత్యేక అభిషేకం, అర్చన, సహస్ర ఘటాభిషేకం, బ్రహ్మోత్సవాల సమాపనోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# మహాశివరాత్రికి ముస్తాబు అవుతున్న శివాలయం





ములుగు,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) మండల కేంద్రమైన ములుగు గ్రామంలోని శివాలయం మహాశివరాత్రి పురస్కరించుకొని ముస్తాబవుతోంది.ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉ త్సవాలు జరగనుండగా దేవాలయానికి రంగులు వేసి కొబ్బరి,అరటి కొమ్మలు,పూలు,రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేస్తున్నారు.పరమశివునికి మహాశివరాత్రి పర్వదినం ఎంతో ముఖ్యమైనది కాగా స్వామివారికి పంచామృతాలతో అ బి, ేష కా ల ం , ప్ా ల తో అలంకరణలు,పండ్లతో నైవేద్యాలు సమర్పించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడానికి పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తారన్న అంచనాలతో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆదివారం తెల్లవారుజామునుండే స్వామివారి అభిషేకాలు చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పూజారులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృప కటాక్షాలను పొందాలని నిర్వాహకులు కోరారు.

## సిరిపురంలో శ్రీ‌శ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం



**మర్పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నీ శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు స్వామీజీ అష్ట తీర్థ స్వామి తెలిపారు. శనివారం ఉదయం 6-30 ని.లకు స్వామి వారికీ రుద్రాభిషేకము, 9-30 ని.లకు సుదర్శన హోమం, 1-00 గం.లకు పూర్ణాహుతి, అనంతరం అన్నదాన కార్యక్రమనా నిర్వహించారు.. ఆదివారం ఉ॥ 5-30 ని.లకు రుద్రాభిషేకము, 8-30 ని.లకు రుద్రాభిషేకం మరియు రుద్రహోమం,11-00 గం.లకు రుద్రాభిషేకం, రుద్రహోమ పూర్ణాహుతి, సా॥ 5-00 గం.లకు రుద్రాభిషేకం, ఉపవాస దీక్ష భక్తులకు పండ్ల ప్రసాద వితరణ, రాత్రి 12-00 గం.లకు లింగోద్భవ రుద్రాభిషేకం, సోమవారం ఉదయం రుద్రాభిషేకం 7-30 ని.లకు ఉపవాస భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామీజీ అష్ట తీర్థ స్వామి తెలిపారు.

## రథయాత్ర పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

### - లింగమయ్య కుంట జాతరకు అందరూ ఆహ్వానితులే



**కోటపల్లి, ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి) :** కోటపల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో లింగమయ్య కుంట అను శివుని విగ్రహం కలదు ప్రతి మహాశివరాత్రి రోజున పెద్ద జాతరను ఏర్పాటు చేసుకుని అంగరంగ వైభవంగా చేసుకుంటారు, ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం ఇందోల్ గ్రామానికి చెందిన తలారి నర్సింలు, తలారి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని సర్పంచ్ చంద్రకళ తెలుపుతూ ఆదివారం రాత్రి సమయంలో రథయాత్ర ఉంటుందని సోమవారం రోజున పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఉంటుందనీ అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందనీ కావున ఈ పార్వతీపరమేశ్వరుల కళ్యాణ జాతర మహోత్సవ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## తుర్కాయంజాల్ ఓల్డ్ సిటీలో కలిపితే ప్రజల ఆగ్రహం చవిచూస్తారు

### - శంషాబాద్,రాజేంద్రనగర్ జోన్‌లతో కలిపి కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
### - బిజెపి పార్టీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి) :** హిందువుల ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంఐఎం నాయకులు అసదుద్దీన్ ఓవైసీ తో కలసి కుట్ర పన్నారని తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.శనివారం రాగన్నగూడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. 150 డివిజన్లతో నూతనంగా ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి లో హిందువులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నగరంలో ముస్లింలు ఉన్న ప్రాంతాల్లో ఒక్కో డివిజన్ కు కేవలం15 నుంచి 20 వేల మంది ఓటర్లు ఉండేలా డివిజన్ ను ఏర్పాటు చేసి,పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న హిందూ ప్రాంతాల్లో 50 నుంచి 70 వేల ఓటర్లు ఉన్న ఏరియాను ఒక్క డివిజన్ గా ఏర్పాటు చేయడం చేయడం హిందువుల ప్రాతినిధ్యం తగ్గించడానికి అన్నారు. ఐదుగురు హిందువుల ఓట్లు ఒక్క ముస్లిం ఓటుతో సమానమని కొత్త డివిజన్ల ఏర్పాటు అద్దం పడుతుందన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూర్చుతున్న ప్రాంతాలను తీసుకుపోయి సీఎం రేవంత్ రెడ్డి ఓవైసీకి తాకట్టు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్, బడంపేట్, మీర్ పేట్,తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాలతో కలిపి కొత్త కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అనుకోని మలుపు తిరిగి ఎంఐఎం పార్టీ మేయర్ పీఠాన్ని అధిష్టిస్తే హిందువులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. తుర్కయంజాల్ మునిసిపాలిటీని ఓల్డ్ సిటీలో విలీనం చేయడంపై తుర్కయంజాల్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రజల సెంటిమెంటుతో ఆడుకుంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజల మనోభావాలను గౌరవించాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో భారీ ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజల మనోభావాలతో చెలగాటమాడిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. అసదుద్దీన్ ఓవైసీ సేవల్లో తరించేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడుతుందన్నారు. అనంతరం బిజెపి నాయకురాలు,మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. విలేకరుల సమావేశంలో కొత్త రామ్ రెడ్డి, బాచిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, కరాడి అనిల్, కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, దార వెంకటేష్, అరాని నాగరాజు, కాంచనేని దాసు, సురేష్ సాగర్, జ్ఞానేశ్వర్ చారి, మదన్ తదితరులు పాల్గొన్నారు.

### పరిగిలో రాజకీయ ఉద్రిక్తత: బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన

## స్వతంత్ర అభ్యర్థిని తీసుకెళ్లే పోలీసుల ప్రయత్నం విఫలం





**పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం రాజకీయ వాతావరణం ఉద్రి క్తంగా మారింది. ఒకటవ వార్డు నుండి గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి అక్కమ్మ, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ నాయ కుల ఒత్తిడితో తన తల్లిని బీఆర్ఎస్ నాయకులు కిడ్నాప్ చేశారంటూ అక్కమ్మ కుమారుడు బాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కొప్పుల మహేష్ రెడ్డి ఇంటికి చేరుకుని అక్కమ్మను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, తాను తన స్వచ్ఛంద నిర్ణయంతోనే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నానని అక్కమ్మ స్పష్టమైన ప్రకటన ఇవ్వడంతో పోలీసులు వెనుదిరిగారు. తరువాత మరోసారి అక్కమ్మను తీసుకెళ్లేందుకు పోలీసులు రావడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనతో జిల్లాలో రాజకీయ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

## కోటపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలుకు గౌరవ డాక్టరేట్





**కోటపల్లి ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :** కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఫాతిమా బేగం కు చెన్నైలో గ్లోబల్ యూనివర్సిటీ వారి తరఫున గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ అనే ఉపాధ్యాయ సంఘానికి ఫాతిమా మండల అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. వికారాబాద్ జిల్లా గంగారం వాస్తవ్యురాలు శ్రీమతి ఫాతిమా బేగం కు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల పండిత పరిషత్ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు మరియు ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ డాక్టర్ ఫాతిమా పటేల్ గారు గత 15 సంవత్సరాలుగా హిందీ భాషా పరిరక్షణకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎనలేని సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు. రెండు సంవత్సరాల క్రింద జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన విషయాన్ని పేర్కొన్నారు. ఆమె పనిచేసిన ప్రతి చోటా వంద శాతం ఫలితాలు సాధించి బెస్ట్ టీచర్గా నిలవడమే కాకుండా పండిత పరిషత్ సంఘం ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ కొనియాడారు. తన భర్త డాక్టర్ ఫారూఖ్ పటేల్ ఆజాద్ ప్రోత్సాహంతో హిందీ సాహిత్యం మరియు బాలల సాహిత్యంపై ఆమె చేసిన రచనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. డాక్టర్ ఫాతిమా పటేల్ వంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉండటం మన ఆర్ యూ పీపీ టీఎస్ కుటుంబానికి గర్వకారణం. ఆమె సాధించిన ఈ విజయం జిల్లాలోని ఉపాధ్యాయ లోకానికి మరియు సంఘం సభ్యులందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తూ, జిల్లా శాఖ పక్షాన ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## విధుల్లో ఉన్న మదర్ డైరీ ఉద్యోగి మృతి

- మృతదేహంతో మదర్ డైరీ గేటు ముందు బంధువుల ఆందోళన
- జీతాలు ఇవ్వకపోవడంతో మానసిక వేదనతో మృతి చెందాడంటూ బంధువుల ఆరోపణ
- చైర్మన్ వచ్చి హామీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ భీష్మించుకు కూర్చున్న బంధువులు
- స్పష్టమైన హామీ ఇవ్వని మదర్ డైరీ చైర్మన్
- మదర్ డైరీ సంస్థపై కమ్ముకుంటున్న నీలి నీడలు









**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి) :** నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డైరీ సంస్థపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయా అనే ప్రశ్నకు అవుననే సమాధానం అటు సంస్థ ఉద్యోగుల్లోనూ ఇటు పాల ఉత్పత్తి సహకార సంఘం చైర్మన్ ల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ నెల 12న గురువారం తమకు 25 కోట్ల రూపాయల 10 బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని చెల్లించాలంటూ లేదా పాలకవర్గం రాజీనామా చేయాలంటూ పాల ఉత్పత్తిదారుల చైర్మన్లు మదర్ డైరీ ముందు ఆందోళన చేపట్టడం పాఠకులకు విధితమే.ఈ ఘటన మరువక ముందే అబ్దుల్లాపూర్మెట్ మండలం పసుమాముల గ్రామానికి చెందిన తులసి గారి బాల నరసింహ హయత్ నగర్ లోని విజయనగర్ కాలనీలో నివసిస్తూ మదర్ డైరీలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ( పర్మినెంట్) ప్రస్తుతం ప్రీ ప్యాక్ సెక్షన్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారని బంధువులు తెలిపారు. బంధువులు తోటి ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు.ఇది గమనించిన తోటి ఉద్యోగులు అతడిని వనస్థలిపురంలోని ఏవీ హాస్పటల్ కు తరలించగా బిపి పెరిగిపోవడం వలన మెదడులోని నరాలు చిట్లిపోయాయని రక్తస్రావం జరుగుతుందని వైద్యులు తెలపడంతో మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకి అప్పగించడంతో వారు మదర్ డైరీ గేటు ముందు మృతదేహంతో ఆందోళన చేపట్టారు.గత మూడు నెలలుగా మదర్ డైరీ యాజమాన్యం జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు తాళలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురై బీపీ పెరిగి మెదడులోని నరాలు చిట్లి మృతి చెందడం జరిగిందని,సదరు యాజమాన్యం దీనికి పూర్తి బాధ్యత వహించి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించడంతోపాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కేటాయించాలని మృతదేహంతో వారు గేటు ముందు వారు ఆందోళన చేపట్టారు.విధి నిర్వహణలో మృతి చెందిన బాల నరసింహ మృతదేహాన్ని చూసి చలించిపోయిన తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అబ్దుల్లాపూర్ మెట్టు రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ అక్కడకు చేరుకొని మదర్ డైరీ ఎండి లింగారెడ్డి తో చర్చలు జరిపారు. లింగారెడ్డి చైర్మన్ మధుసూదన్ రెడ్డితో మాట్లాడించగా సంస్థలో ఉద్యోగం ఇచ్చేందుకు తాము సుముఖంగా ఉన్నామని, నష్టపరిహారం విషయంలో సొంత నిర్ణయం తీసుకోలేనని, త్వరలో జరగబోయే జనరల్ బాడీ సమావేశంలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం ఎండి లింగారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, బాధితుని కుటుంబ సభ్యులకు సంస్థ అండగా ఉంటుందని, గత రెండు మూడు నెలలుగా జీతాలు చెల్లించలేని మాట వాస్తవమేనని, ఉద్యోగుల తో పాటు రైతులకు కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని, త్వరలో జనరల్ బాడీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.దీంతో బంధువులు చేసేది ఏమీ లేక మృతదేహంతో తిరిగి వారి ఇంటికి వెళ్లిపోయారు. మృతదేహంతో బంధువులు ఆందోళన చేపడుతున్న సమయంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. మదర్ డైరీ సంస్థ ఇటు ఉద్యోగులకు జీతాలు, అటు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు బిల్లులు చెల్లించలేని స్థితికి చేరుకుందని ఈ సంస్థను ఇక ఆ దేవుడే కాపాడాలని అక్కడికి చేరుకున్న కొందరు గుసగుసలాడుకోవడం వినిపించింది.చూడాలి మరి సుమారు 45 సంవత్సరాల చరిత్ర కలిగిన మదర్ డైరీ భవితవ్యం ఏ మలుపు తిరగనుందో.

## లాస్ట్ పాఠశాలలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు.....




**బాలాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** చదువులతో పాటు ఆధ్యాత్మిక విలువలను, వినయం, విజ్ఞానంతో కూడిన సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులుగా తయారు చేయడమే లార్డ్స్ స్కూల్ లక్ష్యమని లార్డ్స్ పాఠశాల విద్యాసంస్థల చైర్మన్ వైస్ చైర్మన్ సిద్దాల బీరప్ప, బెర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని విద్యార్థుల ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివుడు తాండవం చేసినట్లు, పార్వతి పరమేశ్వరుల వివాహం జరిగినట్లు, శివుడు ఆలహాన్ని మింగినట్లు, ఉపవాసం, జాగారణ, రుద్రాభిషేకం చేయడం వల్ల పాప విముక్తి కలుగుతుందని నమ్మకం లాంటి ప్రదర్శనలను విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించిన తీరు చూపరులను ఆకట్టుకుందన్నారు. అనంతరం విద్యార్థులను ప్రశంసిస్తూ తమ విద్యాసంస్థలు విద్యార్థులను పాఠంశాలతో పాటు ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తుం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 171 వారం అన్నదాన కార్యక్రమం

### హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 171వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్‌తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు భక్తులకు సౌకర్యాలు కల్పించాలి : జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** న్యూ బోయినపల్లి పోస్టాఫీస్ వెనుక ఉన్న శివాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆలయ కమిటీని కోరారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన జంపన ప్రతాప్ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి, శివరాత్రి రోజున భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తాగునీరు, క్యూలైన్, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఈ. శ్రీనివాస చారి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రాత్రి జాగరణ కార్యక్రమం కూడా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ ముదిరాజు, రాజు ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.



## భైరామాల్ గూడ ఫ్లైఓవర్‌కి మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలి

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని బై రాముల గూడా ఫ్లైఓవర్ బ్రిడ్జి కి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు నామకరణం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికార ప్రతినిధి ఎల్బీనగర్ ఇన్చార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఎలాంటి త్యాగం చేయని వారి పేర్లు పెట్టడం సబబు కాదని ఈ సందర్భంగా అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తలు. ఆనాడే ఈ దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పినటువంటి మహానుభావులు ఆయనకు భారతరత్న ఇవ్వాలి అని అన్నారు అనంతరం అయన ఫోటో కి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజా భవన్ కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టారని ఎల్బీనగర్ లో బీసీ సమాజము బలంగా ఉందని అందుకే ఇక్కడ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం కూడా పెట్టడం జరిగింది. కొందరు వ్యక్తుల పేర్లు పెట్టడంలో కొందరు నాయకులు ఎలాంటి త్యాగం, పోరాటం చేయకుండానే వారి వ్యక్తిగత స్వార్థం కోసము వ్యక్తుల పేర్లు ఫ్లైఓవర్లకు పెట్టాలని తహతహలాడుతున్నారు అలాంటి ధోరణి మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొద్దుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్చార్జ్ బావన, మేడ్చల్ మల్కాజిగిరి యువజన సంఘం అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నరసింహ, సింగం అరుణ్,,ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఇటిక్యాల యువకులు

రాయికల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అరికుప్పల అరుణ్ నేరెళ్ల ఇంద్రనీల్ లు శనివారం జరిగిన 5 నియోజకవర్గాల వాలీబాల్ టోర్నమెంట్ సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారిని గ్రామపంచాయతీ పాలకవర్గం ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్



ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ..... రాష్ట్రస్థాయిలో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి గ్రామ సేవా సమితి సభ్యులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ వార్డు సభ్యులు నిగ భూమేష్ కొక్కెర రాజేందర్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజశేఖర్ కోశాధికారి బయ్యని ఆంజయ్య కార్యదర్శి కుంచెపు గణేష్. ఉపాధ్యక్షులు నరేష్ దగడు వేణు నేరెళ్ల గంగాధర్ కొక్కు శేఖర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట-కరీంనగర్ ప్రధాన రహదారిపై భారీ గుంత

### నర్సింగాపూర్ గ్రామం వద్ద ప్రజల ప్రాణాలతో చెలగాటం

వీణవంక, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి )
జమ్మికుంట–కరీంనగర్ ప్రధాన రహదారిపై నర్సింగాపూర్ గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు కంటి గీటుగా మారింది. రాత్రి వేళల్లో ఈ గుంత స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవించే ప్రమాదం తీవ్రంగా పెరిగింది.ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే రహదారి మధ్యలో ఏర్పడిన ఈ గుంత కారణంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆ దారి వెంట కొత్తగా ప్రయాణించే వాహనదారులు గుంత గురించి ముందస్తు సమాచారం లేకపోవడంతో ఒక్కసారిగా బ్రేక్ వేయడం, వాహనాలు అదుపు తప్పడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, గత కొన్ని రోజులుగా గుంత మరింత విస్తరించిందని, చిన్న వాహనాలు ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. నీరు నిల్వ ఉండటంతో గుంత లోతు అంచనా వేయడం కూడా కష్టమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంత పూడ్చాలని, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రాణాల మీద ఆటలాడే ఈ పరిస్థితిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గీత కార్మికుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సాయం


చొప్పదండి ,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు బుర్ర ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



కొత్తూరు మహేష్ శనివారం రు. 10000 ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల ఎల్లయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోయాడు. ఆయనకు కుడి భుజం పక్కటెముకలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న గీత కార్మిక కుటుంబానికి మార్కెట్ చైర్మన్ సాయం అందించారు. ఆర్థిక సాయం అందించడంతోపాటు,బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవడం పట్ల మార్కెట్ చైర్మన్ మహేష్ ను పలువురు అభినందించారు.

## కాంగ్రెస్కురాష్ట్రవ్యాప్తాతంగాప్రజలు మద్దతుఇచ్చారు.ప్రభుత్వవిప్,ఆది.

వేములవాడ, ఫిబ్రవరి, 14: ప్రజాజ్యోతి.
ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి,నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని నమోదుచేసింది.పట్టణప్రజలుప్రభుత్వపనితీరుకుఆకర్షితులైకాంగ్రెస్కు



ఘనముమద్దతుతెలిపారు...
రాష్ట్రవ్యాప్తంగా90కుపైగామున్సిపాలిటీలలో,1500కుపైగాకొన్ని లర్లు,స్థానాల్లోకాంగ్రెస్అభ్యర్థులువిజయంసాధించడంప్రజావిశ్వాసానికిస్పష్టమైననిదర్శనం.బీజేపీ,బీఆర్ఎస్,కలిసిపోటీచేసినప్పటికీకాంగ్రెస్,దరిదాపుల్లోకికూడారాలేకపోయాయి...

## తుంగూర్ గుట్టపై మహాశివరాత్రి సంబరాలు

### నేటి నుంచే రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవాలు

బీర్ పూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
జగిత్యాల జిల్లా తుంగూర్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ముస్తాబైంది. ఫిబ్రవరి 15 ఆదివారం నుండి మూడు రోజుల పాటు ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మూడు రోజుల ఉత్సవాలు ఫిబ్రవరి 15 (ఆదివారం): వేకువజామున సుప్రభాత సేవ, వేదపారాయణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 5 గంటలకు తోరణాల పూజ, సాయంత్రం 6:15 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం, రుద్రాభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 11 గంటలకు భజన కార్యక్రమం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల మహా రుద్రాభిషేకం జరగనుంది.
ఫిబ్రవరి 16 (సోమవారం): ఉదయం 10



గంటలకు హోమం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం (ఊరేగింపు) వైభవంగా నిర్వహిస్తారు.
ఫిబ్రవరి 17 (మంగళవారం): జాతరలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుంది.
భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు:
జాతర జరిగే మూడు రోజులూ భక్తులకు నిరంతర అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ ఉయ్యాల కిషన్, వైస్ చైర్మన్ సుర్వి సంతోష్ రావు తెలిపారు. జగిత్యాల, ధర్మపురి, కడెం, జన్నారం ప్రాంతాల నుండి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్, ఆలయ పాలక వర్గం మరియు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి పౌర్ణమికి కూడా ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుర్తు చేశారు.

## సాంబాశివా సన్నిధిలో వైభవంగా కుంకుమ పూజలు - గీతా హవన యజ్ఞం

### నేడు మహా దేవుని కళ్యాణం రేపు రథోత్సవం జాతర

బుగ్గారం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పచ్చని పొలాల నడుమ వెలసిన అతి ప్రాచీన సంతానయుక్త స్వయంభూ శ్రీ సాంబ శివ నాగేశ్వరాలయంలో మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం గీతా పారాయణం, గీతా హవన యజ్ఞం, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా గీతా ధర్మ ప్రచార కేంద్రం (రొటీగూడ)కు చెందిన పూజ్యశ్రీ శ్రీ శ్రీ శ్రీహరి మౌనస్వామీజీ, శ్రీ పాద లక్ష్మీనరసింహ శాస్త్రి, గోదావరిఖని గీతా సత్సంగ్ బృందం సభ్యులు పాల్గొని భక్తుల మధ్య గీతా పారాయణం నిర్వహించారు.
విశ్వశాంతి, లోకక్షేమం, కాలసర్పయోగ శాంతి కోసం గీతా హవన యజ్ఞాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు అర్పించి భక్తి భావంతో సేవలు సమర్పించారు. కార్యక్రమం అనంతరం హమాలీ సంఘం సహకారం తో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు
నేడు ఘనంగా శివ పార్వతుల కళ్యాణం
నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం మహాచండి హోమం జరగనుంది.అనంతరం అందంగా ముస్తాబు చేసిన పల్లకిలో సాయంత్రం గ్రామ వీధుల నుండి శివపార్వతుల విగ్రహాలను శోభాయాత్రగా ఒగ్గు కళాకారుల డప్పు సప్పులతో ఆలయానికి తీసుకువచ్చి, పండితులు కంచర్ల



శివశంకరాచార్య, తిప్పర్తి అనిల్ శాస్త్రి, వేమునూరి రాజేష్ ఆచార్య ల వేదమంత్రాలతో, శివ దీక్ష స్వాముల భజనల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు భక్తులకు అందించనున్నారు.
రేపు వైభవంగా రథోత్సవం
రేపు రంగు రంగు పూలతో సుందరంగా అలంకరించిన రథంలో స్వామివారిని ఊరేగిస్తూ రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో కాంతులీనుతోంది. భక్తుల కోసం తాగునీరు,పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు ఈ మహోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు మసర్తి రాజిరెడ్డి,గురు స్వాములు కట్కూరి ఆంజనేయులు, కొత్తపెల్లి గంగాధర్, పొలంపెల్లి మల్లేశం, అది రమేష్,గోశాల నిర్వహకులు ఆగస్థ మహారాజ్, ఆలయ పూజారులు సాత్పడి రంగయ్య,పెరంబుదురు రామకృష్ణ, శివ దీక్ష స్వాములు పోచమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పాలక వర్గం, హమాలీ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో బీజేపీకి మెజార్టీ స్థానాలు - ప్రజలకు ధన్యవాదాలు

### చైర్మన్ పదవిపై దృష్టి, మైనారిటీలకు వైస్ చైర్మన్ హామీ

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):
మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు అధిక స్థానాలు కట్టబెట్టిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీజేపీ జిల్లా



అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొత్తం 26 వార్డుల్లో 14 వార్డులు గెలుస్తామని అంచనా వేసినా, పది స్థానాలు కైవసం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ ఫలితాలు పట్టణంలో పార్టీ బలోపేతానికి నిదర్శనమని తెలిపారు. గతంలో మెట్‌పల్లి బీజేపీకి కంచుకోటగా ఉండేదని, ఇక్కడి నుంచి చెన్నమనేని విద్యాసాగర్ నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని తెలిపారు. తెలంగాణలో మార్పు మెట్‌పల్లి నుంచే ప్రారంభమైందని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ప్రభావం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తామని, తమతో కలిసి చైర్మన్ పదవిని సాధించడంలో సహకరించే మైనారిటీ కౌన్సిలర్లకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇతర పార్టీలు ఈ విధమైన హామీ ఇవ్వలేదని అన్నారు.
స్వతంత్రంగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు.
ఈ సమావేశంలో బీజేపీ మెట్‌పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల విశ్వాసానికి మున్సిపల్ ఫలితాలు నిదర్శనం

### - రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :
సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ప్రతిబింబమని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ ఆర్జీ–3లోని శ్రీపాద భవన్–ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోల్ బెల్ట్ పరిధిలోని మున్సిపాలిటీలలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిందని, కార్పొరేషన్లలో కూడా భారీ మెజారిటీలు నమోదు కావడం కార్మిక లోకం కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే మేయర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, జాతీయ స్థాయిలో పార్టీ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వం సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగుతోందని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల మద్దతు కోల్పోయిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొన్ని ప్రాంతాల్లో ఓట్లు సాధించినప్పటికీ ఒక్క మున్సిపాలిటీ గెలవలేకపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఐఎన్టీయూసీ కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని, ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో కార్మిక నాయకులు కీలక పాత్ర పోషించారని ఆయన వెల్లడించారు. గతంలో సింగరేణి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన నాయకులు కార్మికులకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మంథని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాల్లో స్థానిక నాయకుల సమన్వయం వల్లే విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు. ఇక ఎన్నికల నిర్వహణపై స్పందిస్తూ, పేపర్ బ్యాలెట్ విధానం పారదర్శకతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో జరగనున్న ఎన్నికలు కూడా పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తే ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకటస్వామి, జుబైర్, కుమార్, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, సందీప్, మొగిలి, పండు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

గంభీరావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లు50 శాతం సబ్సిడీపై బ్రష్ కట్టర్, ట్రాక్టర్ కల్టివేటర్ లు, స్ప్రేయర్ వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రైతులను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధకారి సలావుద్దీన్ , ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అజాం, ప్రభాకర్ రాజాన'ర్సు, అక్కపల్లి బాలయ్య, తోపాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుల విశ్వాసానికి మున్సిపల్ ఫలితాలు నిదర్శనం

### - రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :
సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ప్రతిబింబమని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ ఆర్జీ–3లోని శ్రీపాద భవన్–ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోల్ బెల్ట్ పరిధిలోని మున్సిపాలిటీలలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిందని, కార్పొరేషన్లలో కూడా భారీ మెజారిటీలు నమోదు కావడం కార్మిక లోకం కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే మేయర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, జాతీయ స్థాయిలో పార్టీ నాయకత్వం



అందించిన మార్గదర్శకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వం సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగుతోందని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల మద్దతు కోల్పోయిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొన్ని ప్రాంతాల్లో ఓట్లు సాధించినప్పటికీ ఒక్క మున్సిపాలిటీ గెలవలేకపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఐఎన్టీయూసీ కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని, ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో కార్మిక నాయకులు కీలక పాత్ర పోషించారని ఆయన వెల్లడించారు. గతంలో సింగరేణి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన నాయకులు కార్మికులకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మంథని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాల్లో స్థానిక నాయకుల సమన్వయం వల్లే విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు. ఇక ఎన్నికల నిర్వహణపై స్పందిస్తూ, పేపర్ బ్యాలెట్ విధానం పారదర్శకతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో జరగనున్న ఎన్నికలు కూడా పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తే ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకటస్వామి, జుబైర్, కుమార్, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, సందీప్, మొగిలి, పండు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్-జమ్మికుంట రోడ్డుపై ప్రాణాల ఆట... అధికారుల నిర్లక్ష్యం ఎప్పటివరకు?

వీణవంక, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి )
వీణవంక మండలం పరిధిలోని వాల్బపూర్ గ్రామ సమీపంలో కరీంనగర్–జమ్మికుంట హైవే పక్కనే ఉన్న ఓ భారీ బావి ఇప్పుడు వాహనదారులకు ప్రాణహానిగా మారింది. రహదారికి అతి సమీపంలో ఉన్న ఈ బావికి ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది..ప్రత్యేకించి రాత్రి వేళల్లో అక్కడ వెలుతురు లేకపోవడంతో బావి ఉన్న విషయం





డ్రైవర్లకు ముందుగా కనిపించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రిఫ్లెక్టర్ స్టికర్లు లేకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చాయి. వేగంగా ప్రయాణించే వాహనాలు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోతే నేరుగా బావిలో పడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రక్షణ గోడలు నిర్మించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, వీధి దీపాలు అమర్చడం వంటి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగాక చర్యలు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈఎంఆర్ఎస్ మరిమడ్లలో ఘనంగా ఫేర్‌వెల్ దినోత్సవ వేడుకలు

కొనరావుపేట: ఫిబ్రవరి.13(ప్రజా జ్యోతి)
కొనరావుపేట మండలం మరిమడ్ల లోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఫేర్‌వెల్ ఆశీర్వచన దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ రామ్ సూరత్ యాదవ్, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయగా, ఆయా కమిటీల సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. దీప ప్రజ్వలనతో కార్యక్రమానికి శుభారంభం పలకగా,అధ్యక్షుడి ద్వారా అధికారికంగా వేడుకలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా




మండల విద్యాధికారి మురళి నాయక్, ఈఎంఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట ప్రిన్సిపల్ శ్రీమతి ఫాతిమా, మరిమడ్ల సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్, రెడ్డి తండా సర్పంచ్ శ్రీ నరేష్ నాయక్, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు, స్టేజ్‌పై నిర్వహించిన వివిధ ఆటల పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం భోజన ఏర్పాట్లు చేయగా, విద్యార్థుల ఆనంద కేరింతలతో కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, తాను గిరిజన నేపథ్యం నుంచి వచ్చి ఈ రోజు ముఖ్య అతిథిగా పాల్గొనడం గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు అతిథులుగా హాజరయ్యే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వకంగా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పరీక్షల కోసం ప్రతి విద్యార్థికి ఐదు పెన్నులు పంపిణీ చేశారు.అదేవిధంగా ప్రిన్సిపల్ మరియు ఇతర అతిథులు విద్యార్థులకు విలువైన దిశానిర్దేశం చేస్తూ తమ ఆశీస్సులు అందించారు.

## నూతన బజాజ్
# త్రీ వీలర్ ఆటో షోరూం ప్రారంభం



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వివిసి అండ్ వీఆర్ఏ చైర్మన్ సూచనల మేరకు ఇల్లందులోని కరెంట్ ఆఫీస్ వద్ద వెంకటరమణ బజాజ్ ఆటో త్రీ వీలర్ షోరూమ్ ను శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు త్రీ వీలర్ వాహనాలను అందుబాటులోకి తెచ్చేందుకు బజాజ్ ఆటో షోరూమ్ ను ఇల్లందులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, బొజ్జాయిగూడెం ఉపసర్పంచ్ అరేం కిరణ్, కాంగ్రెస్ నాయకులు వడియాల చిట్టిబాబు, వరద రాంచందర్, బజాజ్ షోరూమ్ జియం రంజిత్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ భాస్కర్, బ్రాంచ్ మేనేజర్ రాయకంటి వినోద్, సర్వీస్ జియం రాజ్ కుమార్, సర్వీస్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుమ్మడికు హానరరీ డాక్టరేట్





**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కు నామినేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ గౌని నర్సింహా గౌడ్, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ యండి అరిఫుద్దీన్ లు హానరరీ డాక్టరేట్ అవార్డును అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ (ఆనరిస్ కాసా) గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసినందుకు డాక్టర్ (ఆనర్స్) గుమ్మడి నర్సయ్య అందజేయడం సంతోషకరమన్నారు. గుమ్మడి నర్సయ్య అద్భుతమైన ప్రయాణాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. గుమ్మడి నర్సయ్య భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గానికి ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి సాధారణ జీవితం గడపడం గుమ్మడి నర్సయ్య మంచితనానికి నిదర్శనమన్నారు. గుమ్మడి నర్సయ్య సమగ్రత, ఉద్దేశ్యంతో సమాజానికి సేవ చేయడానికి అతని పని ఇంకా చాలా మందికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. నర్సయ్య ప్రస్తుత సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

– ఎమ్మెల్యేను అభినందించిన సియం



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** రాష్ట ముఖ్యమంత్రి అనముల రేవంత్ రెడ్డి ని శనివారం హైదరాబాదులో రాష్ట నీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గానూ 19 వార్డులలో విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే ను అభినందించారు. రానున్న ఎన్నికల్లో సైతం ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు.

# వెంకమ్మ మృతి విషాదం, ఆమె పార్థివ దేహం సమాజానికి ఆదర్శం

– మృతదేహాన్ని వైద్యశాలకు అప్పగించిన కుటుంబ సభ్యులు



**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)** మండల పరిదిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన నల్లమోతు వెంకమ్మ (82), (భర్త లేటు రాఘవయ్య) గురువారం అనారోగ్యంతో కన్నుమూశారు. వెంకమ్మ పార్థివ దేహానికి బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ నివాళి అర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె పార్థివ దేహం వైద్య శాల విద్యార్థులకు విద్యాభ్యాసానికి ఉపయోగపడాలని, కుమార్తెలు బొంతు అనసూర్య (భర్త రామారావు), తన్నీరు పుష్పావతి (భర్త లింగయ్య)లతో మాట్లాడి, మరణానంతరం అగ్గిపాలయ్యే నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి ఉపయోగపడాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమ్మతితో సత్తుపల్లి లయన్స్ క్లబ్ నేత్రనిధి ఆధ్వర్యంలో వాహనం ఏర్పాటు చేసి, అనంతరం ఆమె పార్థివ దేహాన్ని కిమ్స్ మెడికల్ కళాశాల, నార్కెట్పల్లికి తరలించారు. గ్రామస్థులు సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ను అభినందిస్తూ, ఆయన తీసుకున్న నిర్ణయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొంటూ వెంకమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి సమాజంలో ఆదర్శంగా ఉండాలని మన ఊరికి సహాయకారిగా ఉండాలని మంచి పేరు తెచ్చుకోవాలని అందరికీ ఆదర్శం వెంకమ్మ అని ఆమె చేసిన దాన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో అభినందించారు.

## మంత్రి తుమ్మలను
# కలిసిన సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో శనివారం తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను మంత్రి అభినందించారు. తన వంతు సహకారం అందిస్తామని,హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో చల్లగుళ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు వేణు, నాగళ్ల నాగేశ్వరరావు, నాగళ్ల రామారావు, శివ వేణు, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీనులున్నారు.

# ఎమ్మెల్యేకు విధేయుడిగా.. మండల రాము..!

- కనకన్న ఆదేశిస్తే అమలు చేసే తత్వం
- 2 పర్యాయాలు ఎంపీటీసీగా.. వైస్ ఎంపీపీగా సేవలు
- రెండుసార్లు తన సొంత పంచాయతీ గెలుపులో మార్క్
- గత ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి
- తాజా గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ అదే కొనసాగింపు
- మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే ట్రాక్ రికార్డు
- అభ్యర్థుల ఎంపిక కోసం 24 వార్డులో రహస్య సర్వేలలో కీలక రోల్
- 5వార్డుల గెలుపు కోసం ఎన్నో పన్నాగాలు
- కాంగ్రెస్ గెలుపులోనూ కీలకమే!









**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** ప్రస్తుత రాజకీయాల్లో నాయకుడికి నమ్మిన వ్యక్తిలా ఉండడం చాలా కష్టం..తాను నమ్ముకున్న నాయకుడికి విధేయుడిగా ఉండడం మనం అరుదుగా చూస్తాం.. ముఖ్యంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రధాన అనుచరులలో ఒకరైనా మాజీ వైస్ యంపిపి మండల రాము ముందు వరుసలో ఉంటాడనే చెప్పొచ్చు. కోరం కనకన్న ఆదేశిస్తే దానిని తూచా తప్పకుండా అమలు చేసే తత్వం మండల రాము నైజం.. ఎన్నికలు ఏదైనా తనదైనా మార్క్ చూపించడం ఆయన విధేయతకు నిదర్శనం.. తన సొంత యంపిటిసి అయిన ఇందిరానగర్ నుంచి 2 పర్యాయాలు గెలిచి ఆ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీసులతో మండల వైస్ యంపిపి గా కొనసాగాడు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని వారికీ భరోసా ఇస్తూ అండగా ఉంటూ వాటిని పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. చాలా వరకు ప్రజలను వారి కుటుంబ సభ్యులుగా ఆప్యాయంగా పిలుస్తూ వారితో ఎంతో సంతోషంగా ఉండడం మండల రాము కే సొంతం. తన సొంత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 2 సార్లు గెలిపించేందుకు ఎంతో కీలకంగా వ్యవహరించాడు. ప్రస్తుతం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన సొంత పంచాయతీ తో పాటు మరికొన్ని పంచాయతీ ల విజయం సాధించడంలో తన నైపుణ్యత ఎంతో ఉందనేది వాస్తవం. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకముందు నుంచే ఇల్లందులోని 24 వార్డులలో అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్లను ఎవరిని బరిలో నిలిపితే విజయం సాధిస్తారని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలను రహస్యంగా తెలుసుకొని వాటిని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లడం వల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కాంగ్రెస్ విజయానికి ఎంతో మేలు చేసింది. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటి నుండి సుమారుగా 5 వార్డులలో తన పన్నాగాలు, వ్యూహాలు, ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను చిత్తు చేస్తూ ఆ ఐదు వార్డుల గెలుపులో కీరల్ పోషించారు. అదేవిదంగా విదంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో సైతం తన రాజకీయ చతురతను ప్రదర్శించి మరల అత్యధికంగా గెలిచేలా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా రాజకీయాల్లో ఎమ్మెల్యే కు ఇలాంటి అనుచరుడు ఉండడం మాత్రం పార్టీ తో పాటు ఎమ్మెల్యే కు చాలా మంచిదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ రోడ్డు ఎప్పుడు వేస్తారు

– బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు





**చర్ల, ఫిబ్రవరి 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం చర్ల బస్టాండ్ నుండి కాలేజీ వరకు ఉన్న రోడ్డును ఎప్పుడు వేస్తారు మహాప్రభో అని చర్ల బిఆర్ యస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆవేదన వ్యక్తంచేశారు . ఈ రహదారి నిర్మాణం కోసం గతంలో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసారు అని అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కాని పట్టించుకునే నాథుడే లేడు అని ఈ రోడ్డు నిర్మాణానికి 2025 జనవరిలో 1 కోటి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు అని అన్నారు .పంచాయతీ ఎన్నికలకు ముందు హడావుడిగా ఎమ్మెల్యే ఆగస్టు లో శంఖుస్తాపన చేసారు అని 2 వ సంవత్సరం అడుగు పెట్టిన ఈ రహదారి నిర్మాణం పనులు మొదలు కాలేదు అని ఈ రహదారి మీద అనేక గిరిజన గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారు అని కాలేజీ విద్యార్థులు దేవాలయలకు వెళ్లే ప్రజలు లక్ష్మికాలని దేవనగరం దోసిల్లపల్లి పెద్దమిడిసిలేరు తిప్పాపురం గ్రామస్తులు ప్రయాణం చేస్తున్నారు అని అనేక గోతులతో పాడై ఉ ఒడుట వలన టూ వీలర్స్ పై ప్రయాణం చేసేవారు పడిపోతున్నారు అని అన్నారు .దీనికి తోడు గ్రావెల్ తోలే లారీల వలన ఉన్న రోడ్డు పాడైపోతుంది అని అక్కడ ప్రజలకు రాత్రులు నిద్ర పట్టడం లేదుఅని ఇప్పటికే భద్రాచలం నుండి చర్ల ప్రయాణంలో లారీల వలన రహదారి అంతా గోతుల పడి దుమ్ము దూళితో నిండి పోయింది అని అభివృద్ధి జరకపోగా ప్రజలకు రోగాలు దగ్గు గొంతు ఇన్ఫెక్షన్ బాగ అభివృద్ధి చెందాయి అని అన్నారు .అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గత 4 రోజుల క్రితం ఈ గోతుల వలన లక్ష్మినగరం వద్ద లారీ కింద పడి ఒక మహిళ మృతి చెందింది అని ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా గిరిజన గ్రామాల నుండి వేలమంది తేగడ చర్ల దేవాలయాలను సందర్శించడం జరుగుతుంది అని ఈ గోతుల వలన లారీల వలన ప్రమాదాలు జరగవచ్చు అని వెంటనే ఈ రహదారి వేయించి అలాగే భద్రాచలం నుంచి చర్ల వరకు గోతులు మరమ్మత్తులు చేసి వాటిని పూడ్చాలని లేనిచో మరోసారి బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని అన్నారు .

# దాసరి సేవలు సమాజానికి ఆదర్శం.. మంత్రి తుమ్మల

– దేవాలయ కళ్యాణ మండపం ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని 15వ బెటాలియన్ ప్రాంగణంలో గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి సహకారంతో నూతనంగా నిర్మించబడిన దేవాలయ కళ్యాణ మండపాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రిని కమాండెంట్ ఏ. అంజయ్య పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తుమ్మల శిలాఫలకాన్ని ఆవిష్కరించి,కళ్యాణ మండపాన్ని అధికారికంగా ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. మండపాన్ని పూలతో అందంగా అలంకరించారు. ఈ కళ్యాణ వేదిక నిర్మాణానికి దాతగా దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) మరియు వారి కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి విశేష సహకారం లభించింది. వారి ఉదార సహకారంతో నిర్మించబడిన ఈ వేదిక బెటాలియన్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాలు, వివాహాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి శ్రేయోభిలాషి కార్యక్రమాలకు సహకరించిన దాతలను అభినందించారు. సిబ్బంది, సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఈ వేదిక భవిష్యత్తులో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ బి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్.ఐలు రామ సత్యనారాయణ, ఉదయ్ కుమార్, ఆర్.ఎస్.ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగాల క్యాలెండర్‌ను ప్రభుత్వంప్రకటించాలి

– కోదండరామ్‌ను విమర్శించే స్థాయి కవితకు లేదు – టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉద్యోగాల క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు సూచించారు. మండలం 'లోని కొత్తకొత్తూరు లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల క్యాలెండర్ ను ప్రకటించి చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. అదే విధంగా ఉద్యమకారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ రెండు వర్గాల అగ్రహానికి గురికావద్దని సూచించారు. 'పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. తాము సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలుపుకు సహకరించినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు రేవంత్రెడ్డి పాలన కు రెఫరెండం అన్నారు. బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. టీజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పై మాజీ ఎమ్మెల్సీ కవిత అవాకులు, చివాకులు పేలటం మానుకోవాలని సూచించారు. కోదండరామ్ ను విమర్శించే స్థాయి ఆమె కు లేదన్నారు. తీరు మారకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే జిల్లాలలో అన్ని కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో జరిగిన పాలేరు డివిజన్ సదస్సు ను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు బీ.రాజేందర్నాయక్, మాదాసు శ్రీనివాసరావు, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల వాదం కాదు బీసీ వాదమే

ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:
బీసీ కుల వాదం కాదు బీసీ వాదమేనని రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని జనరల్ స్థానాలకు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ లకు మద్దతు తెలపడం జరిగిందన్నారు. ఇల్లందులో ఓటర్లు బీసీలను ఎక్కువ శాతం గెలిపించడం సంతోషకరమన్నారు. కొన్ని వార్డులలో బీసీలు పోటీలో ఉన్నప్పటికీ కొన్ని శక్తులు వారిని అనుగదొక్కెందుకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కొంతమంది స్వార్థపూరిత



రాజకీయాల వల్లనే ఆ రెండు వార్డులలో ప్రచారం నిర్వహించి ప్రజల సహకారంతో వారిని ఓడించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పోలింగ్ సమయంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిఐ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాడని ఆరోపించారు. అ ఒక్క వార్డుకు సీఐ ని ఇంచార్జ్ గా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. 18 వ వార్డులో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసి గెలవాలని ప్రయత్నాలు చేశారని, వాటిని ఓటర్లు తిప్పికొట్టారన్నారు. బీసీ జేఏసీలో తాను కీలకంగా ఉన్నందునే రాష్ట్ర జేఏసీ చైర్మన్ సూచనల మేరకు ఎన్నికల పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మడత వెంకట్ గౌడ్ మద్దతు తెలిపిన వారే గెలవడం సంతోషకరమన్నారు. తాను వైస్ చైర్మన్ అని ప్రకటించుకున్న వ్యక్తిపై స్వతంత్ర అభివృద్ధి గెలవడం జరిగిందని, కబ్జాలు, దందాలు ఉండవద్దనే రెండు వార్డులపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తాను ప్రత్యక్షంగా హాజరుకాని వార్డులలో బీసీ జేఏసీ జెండాలు, మనుషులు వెళ్లి ప్రచారం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తాను ఏమీ చేయలేదని, ఆ ఇద్దరు కోసమే పని పనిచేశానని పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ను కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి ఇస్తారా, పార్టీవాదం ఉన్న వారికా, డబ్బు ఉన్నవారికి ఇస్తారోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. వార్డులలో ఎవరికి టికెట్ ఇస్తే గెలుస్తారో అని సర్వే చేసినట్లే, చైర్మన్ ఎవరికి ఇస్తే అభివృద్ధి జరుగుతుందో సర్వే చేసి మంచి వ్యక్తులైన వారికే ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వాదానికి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏక్తా హౌస్ సభ్యులు పాల్గొన్నారు.

# విచారించండి

మొదటిపేజీ తరువాయి..

ఫోన్ ట్యాపింగ్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ రేసింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే దీనిలో కేటీఆర్ ను పలు మార్లు అధికారులు విచారించారు. తాజాగా.. ఈ కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను విచారించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫార్ముల్ ఈ రేసింగ్ లో భారీగా డబ్బులు అడ్డగోలుగా చేతులు మారాయని అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారణకు గతంలోనే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతిని ఇచ్చారు. తాజాగా సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇచ్చింది. దీంతో ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సమాయత్తం అవుతుంది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 , ఏ5గా ఎఫ్ఈవో ప్రతినిధులు ఉన్నారని తుది నివేదికలో స్పష్టం చేసింది. క్విడ్ ప్రొ కో జరిగిందని అధికారులు ఆరోపణలు చేశారు. ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే బీఆర్ఎస్ కు ఈ బాండ్లు చెల్లించారని ఏసీబీ ఆరోపించింది. కేటీఆర్ సైతం ఇప్పటికే ఫార్ములా ఈ అనే అంశాన్ని ప్రభుత్వం తెర మీదికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు పిలిచి వాళ్లు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం మరోసారి వేధింపులలో భాగంగా పిలవబోతున్నారన్న సమాచారం ఉందన్నారు. ఎన్ని సార్లు పిలిచినా భయపడేది లేదని, సత్యమే చెప్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ట్రక్కును ఢీకొన్న కారు

మొదటిపేజీ తరువాయి..

ఖమ్రి బైపాస్‌పై ఆగి ఉన్న ట్రక్కును.. కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.



దేశ రక్షణకోసం పోరాడే కమాండోలు నలుగురు ఒకేసారి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. సెలవు మంజూరు చేసిన తర్వాత కమాండోలు జగదల్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు వెళుండగా ఆగి ఉన్న ట్రక్కును వెనుక వైపు బలంగా ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కమాండోలు నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు. మృతులు ముఖేష్ కుమార్, ఉమేంద్ర సింగ్, రాజ్ కుమార్ గౌర్, డ్రైవర్ హీరాలాల్ నగర్‌గా గుర్తించారు. మరో కమాండో అభిమాన్ రాయ్‌గా గుర్తించారు. అతనికి వైద్య చికిత్స అందిస్తున్నారు.



## కరీంనగర్ మేయర్ పీఠం

# బిజెపిదే

మొదటిపేజీ తరువాయి..

లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర్' పదవి కోసం బీఆర్ఎస్ తన సిద్ధాంతాలను పక్కన పెట్టి కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ మీడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

# రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# స్పా సెంటర్ ముసుగులో వ్యవభిచారం

మొదటిపేజీ తరువాయి..

6వ ఫేజ్‌లోని గాయత్రి రెసిడెన్సీలో ఉన్న 'ఆసన వెల్నెస్ స్పా' సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతుందన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు మొత్తం 15 మంది యువతులను, 30 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు నిర్వాహకులు కాగా, మిగిలిన 27 మందిని విటులుగా గుర్తించి అందరిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల విచారణలో ఈ దందాకు సంబంధించిన షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్ అనే వ్యక్తి గత ఏడాది కాలంగా ఈ స్పా సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి– ట్రిమ్బక్ -- పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్



చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులను కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

మొదటిపేజీ తరువాయి..

ఈ ఎమ్జెర్గ÷న్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఒఈ).. చైనా సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవల నిర్మించిన 4.2 కిలోమీటర్ల ఈ హైవేపై రఫేల్, సుఖోయ్ వంటి యుద్ధ విమానాలను ల్యాండ్ చేయవచ్చు. అంతేకాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాలను దింపేందుకూ ఇది ఉపయుక్తం కానుంది. దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో కార్యకలాపాలు నిర్వహించలేని సందర్భాల్లో దీనిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఏమైనా ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకూ మార్గం సుగమం కానుంది. టేకాఫ్, ల్యాండింగ్ రెండింటికీ అనుకూలంగా ఈ ఫెసిలిటీని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం

# అసెంబ్లీపై ఉండదు

మొదటిపేజీ తరువాయి..

సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా



గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ÷ార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా–ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967